రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు



గుడ్ ఫ్రైడే వేడుకల్లో పాల్గొన్న క్రైస్తవులు

**కొత్తూర్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :**
క్రీస్తు శిలువ యాత్ర యాగంతోనే మానవాళికి పాప విముక్తి కలిగిందని ప్రత్యేక సందేశకులు ఫాదర్ బోయపాటి సైమన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం గుడ్‌ఫ్రైడే సందర్భంగా చర్చి ఫాదర్ బోయపాటి సైమన్‌రెడ్డి ఆధ్వర్యంలో శిలువ యాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎంతో అదు ్భతంగా జరుపుకుంటున్న గుడ్‌ఫ్రైడే ద్వారా ఏసుక్రీస్తూ శిలువలో పలికిన ఏడు మాటలు ద్వారా క్షమాగుణం, బాధ్యత, ప్రేమ, పాపపు ఒప్పుకోలు, దయా గుణాలను అలవర్చుకోవాలన్నారు. పావుల కోసమే ఏసూక్రీస్తు ఈ లోకంలో జన్మించి, శిలువలో రక్తం చిందించి ప్రాణాల అర్పించినట్లు తెలిపారు. పాపపు జీవితాన్ని వదిలి క్రీస్తు చూపిన మార్గంలో నడిచి పరలోకం చేరాలని బోధించారు. ఈకార్య క్రమంలో బీరెడ్డి, దిలీప్‌రెడ్డి, అల్బీన్‌రెడ్డి, లోర్థరెడ్డి, మరెడ్డి, జైపాల్‌రెడ్డి, వినయ్, ఆరోగ్యరెడ్డి, శాంస న్‌రెడ్డి, యాగరెడ్డి, బాల్‌శివరెడ్డి, బాల్‌రెడ్డి, ఇన్నరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, చార్లెస్‌రెడ్డి, తోమస్‌రెడ్డి, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

**మేడ్చల్‌లో .....**

**మేడ్చల్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :**
మేడ్చల్‌లో క్రైస్తవ సోదరులు శుక్రవారం గుడ్ ఫ్రైడ్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో సెయింట్ క్లారెట్ పాఠశాల నుంచి ఉమా నగర్ లోని సెయింట్ జోసఫ్ చర్చ్ వరకు ఏసు శిలువతో ఊరేగింపు నిర్వహించారు. వందలాది మంది క్రైస్తవ సోదరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఫాదర్ రాజశేఖర్‌రెడ్డి, పలువురు క్రైస్త వ సోదరులు పాల్గొన్నారు.



మేడ్చల్‌లో శిలువతో ఊరేగింపు నిర్వహిస్తున్న క్రైస్తవ సోదరులు

## దుకాణ సముదాయానికి రూ. 62లక్షలు మంజూరు

**ఆమనగల్లు, ఏప్రిల్07, ప్రభాతవార్త:** ఆమనగల్లు మార్కెట్ యార్డు ప్రహరి అనుసంధానంగా నిర్మించ తలపెట్టిన దుకాణ సముదాయానికి నిధులు మంజూరయ్యాయని మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. రూ. 62లక్షల నిధులు విడుదల చేస్తూ రాష్ట్ర మార్కెటింగ్‌శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని చైర్మన్ వెళ్ళడించారు. హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన జాతీయ రహదారి ఎదురుగా మార్కెట్ యార్డు ప్రహరి పొడవున 8దుకాణాలను నిర్మించనున్నామని, అందుకు కావలసిన నిధులు మంజూరు కావడంతో త్వరలోనే టెండర్ ప్రక్రియ, నిర్మాణాలు చేపడుతామని ఆయన వివరించారు. శుక్రవారం ఆమనగల్లు పట్టణంలోని మార్కెట్ యార్డు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయ న నిధుల వివరాలను వెళ్ళడించారు. మార్కెట్ యార్డు ఆదాయాన్ని పెంపొందించేందుకు వివిధ కార్య క్రమాలు నిర్వహిస్తున్నామని, రైతులకు కావలసిన సదుపాయాలను కల్పించేందుకు పెద్దపీట వేస్తామని ఆయన తెలిపారు. మార్కెట్ యార్డు ప్రహరి పొడవున 8దుకాణాలు నిర్మిస్తామన్నారు. త్వరలోనే టెం డర్ల ప్రక్రియ ప్రారంభించి అనంతరం నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు.అదే విధంగా తలకొండ పల్లి క్రాస్‌రోడ్ వద్ద ఉన్న గోదాము చుట్టూ ప్రహరి గోడను నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వానికి నివేది కలు పంపినట్లు శ్రీనివాస్‌రెడ్డి వెళ్ళడించారు. అలాగే కడ్తాల మండల కేంద్రంలో హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారి సమీపంలో చెక్‌పోస్టు 7.5లక్షలతో నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతు న్నాయని మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నారు.

## గెల్లు శ్రీనివాస్ యాదవ్‌కు సన్మానం

**తలకొండపల్లి ఏప్రిల్7,ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో మరిన్ని మంచి పద వులు పొందాలని ముఖ్యమంత్రి హయాంలో తెలంగాణ రాష్ట్రంలో టూరిజం శాఖను అభివృద్ధి చేసేందుకు మరింత కృషి చేయవలసిందిగా కోరుతూ అభినందించారు.



గెల్లు శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న శ్రీనివాస్ యాదవ్

# పోలీసులూ, అధికారులు
# మీకు మా ఊరూ కానరాదా

-అధికార పార్టీకి చెందిన ఓ జడ్పిటిసి, సర్పంచ్ ఆవేదన
-అక్రమ మద్యం దుకాణాల గోడు ఎవరికి చెప్పుకోవాలి
-బెల్టు షాపులను తొలగించడంలో అలసత్వం ఎందుకు
-మామూళ్ల మత్తులోనే ఎక్సైజ్ అధికారులు తూలుతున్నారా?

**మేడ్చల్, ఏప్రిల్ 6. ప్రభాతవార్త :**
గ్రామంలో అక్రమ మద్యం విక్రహించరాదని, బెల్టు షాపులు తొలగించాలని ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకునే నాథుడే లేడని సదరు గ్రామానికి చెందిన నాయకులు తీవ్రంగా వాపోతున్నారు. ఇది ఎదో సామాన్య కార్యకర్తో లేదా వార్డు మెంబరో ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడం లేదంట పొరపాటే, గ్రామ సర్పంచ్‌తో పాటు ఆ గ్రామానికి చెందిన జడ్పిటిసి ఈ విషయమై జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికారులందరికి ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదని, గ్రామస్తులు సైతం ఆశ్యర్యానికి గురౌతున్న సంఘటన మేడ్చల్ మండలంలో చోటు చేసుకుంది. మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం గ్రామం మెదక్ జిల్లాకు ఆనుకుని మండల కేంద్రానికి దూరంగా ఉంది. కాగా ఈ గ్రామ సమీపంలో చుట్టు పది కిలో మీటర్ల పరిధిలో మద్యం దుకాణాలు లేకపోవడంతో గ్రామ పరిధిలో విచ్చల విడిగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి యదేచ్ఛగా మద్యం విక్రయాలు చేస్తున్నారు. గ్రామంలో మద్యం ఏరులై పారుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. గ్రామ పరిదిలో ఫాస్ట్ ఫుడ్ దుకాణాలు ఏర్పాటు చేసి, ఆ దుకాణాల వెనుక నేరుగా అక్రమ మద్యం విక్రయాలు జరుపుతూ జనతా బార్లుగా మార్చేశారు. దీంతో గ్రామ పరిధిలో ఉదయం నుంచే మందుబాబులు మద్యం సేవించి గొడువలకు దిగడం, దొంగతనాలకు పాల్పడటం, మహిళలను వేదించడం పరిపాటిగా మారింది. సాధారణంగా గ్రామంలో మద్యం విక్రయాల విషయంలో బెల్టు షాపులను పట్టించుకోకపోవడం ఆనవాయితిగా ఉన్నా శ్రీరంగవరం గ్రామంలో మాత్రం ఆ గ్రామ సర్పంచ్ విజయనందరెడ్డి అక్రమ మద్యం అమ్మకాల విషయంలో రివర్స్‌గా ఉన్నారు. ఆయన ప్రస్తుతం సర్పంచ్ ఫోరం జిల్లా అధ్యక్షుడితో పాటు రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షుడుగా కొనసాగుతున్నాడు. అంతే కాకుండా అదే గ్రామానికి చెందిన శైలజ ప్రస్తుత మేడ్చల్ జడ్పిటిసిగా ఉన్నారు. తమ గ్రామంలో మందుబాబుల ఆగడాలను తెలుసుకున్న ఈ ప్రజా ప్రతినిధులు గ్రామంలో బెల్టు షాపులను అరికట్టాలనె ఉద్దేశ్యంతో స్థానిక మేడ్చల్ పోలీసులతో పాటు ఎక్సైజ్ అధికారులకు, జిల్లా స్థాయి అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు సైతం పలు మార్లు ఫిర్యాదు చేశారు. అంతే కాకుండ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో కూడ జిల్లా స్థాయి అధికారులందరికి తెలిసేలా జడ్పిటిసి తమ గ్రామ సమస్యను వివరిస్తూనే ఉన్నారు. ఫిర్యాదులు ఇచ్చి నెలలు గడుస్తున్నా గ్రామంలో ఎలాంటి చర్యలు కనిపించకపోవడం గమనార్హం. ఉన్నతాధికారులకు సైతం చెప్పడమే కాకుండ మంత్రి మల్లారెడ్డికి ఈ విషయం వివరించినా గ్రామంలో మందు విక్రయదారుల తీరు మారకపోగా దినదినానికి వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగడం శోచనీయం. గ్రామానికి చెందిన సర్పంచ్ విజయనందరెడ్డి గతంలో పలు పర్యాయాలు ప్రజా ప్రతినిధిగా కొనసాగడమే కాకుండ రాజకీయంగా కూడ మంచి పలుకుబడి ఉన్న వ్యక్తి. అంతే కాకుండ ఆయన భార్య ప్రస్తుత జడ్పిటిసిగా కొనసాగుతున్నారు. ఇద్దరి ప్రోద్బలంతో గ్రామంలో అక్రమ మద్య విక్రయాన్ని ఆపడానికి ఎంత ప్రయత్నించినప్పటికి వారి ఆశలన్ని అడియాశలు గానె మిగిలాయని వాపోతున్నారు. తమ గోడును పట్టించుకునే నాథుడే లేడని, అధికారులకు ఈ విషయంలో చీమ కుట్టినట్లైనా లేకపోవడం తమ ఫిర్యాదును ఖాతరు చేయక పోవడంలో అంతర్యమేమిటని వారు ప్రశ్నిస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు గ్రామానికి రాకపోగా, మందు మందు విక్రయదారులకు వత్తాసు పలుకుతున్నారనే అనుమానాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టికి చెందిన ప్రజా ప్రతినిధులుగా ఉండి రాజయకీయంగా పలుకుబడి ఉన్న తమ ఫిర్యాదుకే అధికారులు స్పందించకపోతే ఇక సామాన్యుడి బాధను వారు పట్టించుకుంటారా అని వారు నేరుగా ప్రశ్నిస్తున్నారు. నయా పైస ఆదాయం లేని తమ గ్రామ పంచాయతీకి ఎన్నో నిధులు తీసుకొచ్చి, గ్రామాభివృద్ధికి తోడ్పడుతున్న తాము ఉన్నతాశయంతో ముందుకు వెళుతుంటే తమ సమస్యను పట్టించుకోవడం లేదని ఆదేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైె అధికారులు స్పందించి గ్రామ ప్రజల బాగు కోసం బెల్టు దుకాణాల వ్యవస్తను గ్రామంలో లేకుండా చేయాలని కోరుతున్నారు.



శ్రీరంగవరం గ్రామంలో ఓ బెల్టు దుకాణంలో మందుబాబుల కోసం ఏర్పాటు చేసిన బెంచీలు

# శామీర్‌పేట సొసైటీకి ఇక మహర్ధశ

-ఆదర్శ సొసైటీగా రాణిస్తున్న రైతు సేవా సహకార సంఘం
-కార్పొరేట్ స్థాయిలో సంఘం కార్యాలయం ఏర్పాటు
-సంఘం నష్టాల నుంచి లాభాల దిశకు చేరుకుని ముందుకు వెలుతున్న వైనం
-మిగతా రైతులు ఉత్సాహంగా విచ్చేసి నూతన సభ్యత్వ నమోదు చేసుకుంటున్న వైనం
-శామీర్‌పేట సొసైటీ చైర్మన్, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ మధుకర్‌రెడ్డి





శామీర్‌పేట రైతు సేవా సహకార సంఘం నూతన కార్యాలయం భవనం (పై అంతస్థులో) ఉండగ, రైతు, తెలంగాణతల్లి, ఆవుదూడ, విగ్రహాలు సంఘంపై ప్రాంగణంలో ఉండి రైతులను అందరిని ఆకట్టుకుంటున్న దృశ్యం



.రైతు సేవా సహకార సంఘం నూతన ఛాంబర్‌లో చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి రైతులతో మాట్లాడుతున్న దృశ్యం

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 7, ప్రభాతవార్త**
శామీర్‌పేట సొసైటీకి ఇక మహర్ధశ రానుంది. సంఘం నూతన కార్యాలయం ఏర్పాటుతో సొసైటీ రూపురేఖలు మారాయి. శామీర్‌పేట రైతు సేవా సహకార సంఘం ఆదర్శ సొసైటీగా రాణిస్తూ నష్టాల ఊబి నుంచి లాభాల దిశకు చేరి ముందుకు పయనిస్తూ రైతాంగంకు మెరుగైన రుణ సౌకర్యం కల్పించటానికి శ్రీకారం చుట్టింది. ఈ సంఘం పరిధిలో ఉన్న శామీర్‌పేట ఉమ్మడి మండల పరిధిలోని గ్రామాల వారు పలువురు సంఘం పురోభివృద్ధిని చూసి సభ్యత్వం లేని రైతులు కూడ ఉత్సాహంతో సొసైటీకి విచ్చేసి 550రూపాయలు చెల్లించి నూతన సభ్యత్వంను తీసుకుంటున్నారు. శామీర్‌పేట రైతు సేవాసహకార సంఘం చైర్మన్,డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఐలయ్యాయాదవ్, డైరక్టర్లు (పాలకవర్గం) కృషితో సంఘంకు నూతన భవనంను నిర్మించి ప్రారంభించుకుని ఆదర్శ సొసైటీగా రాణించటానికి ప్రత్యేక శ్రద్ధను దృష్టిని సారించారు. ఈ సంఘంకు ఫైనాన్స్ బ్యాంకు కూడ గతంలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉండేది. అయితే అయితే గత ఏడాది నుంచి ఈ సంఘంనకు ఫైనాన్స్ బ్యాంకుగా హైదరాబాద్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డిసిసిబి) బ్యాంకు చేపట్టి ఆర్థిక సహాయం అందిస్తూ రైతులకు రుణసౌకర్యం అందజేస్తుంది. అయితే డిసిసిబి వారు నాబార్డు నిధులు ఫామ్ సెక్టార్ కింద 2గోదాములకు, 1అగ్రి ఔట్లెట్ ఆఫీస్ బిల్డింగ్‌నకు 1,81,36,098రూపాయలు సంఘంనకు రుణంగ అందజేశారు. అగ్రి ఔట్లెట్ మూడుచింతలపల్లిలో గోదాం నిర్మాణంకు 94లక్షల రుణం మంజూరు చేసింది. సంఘం రైతుల కోసం దీర్ఘకాలిక రుణంల కొరకు 2కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి వివరించారు. సంఘం ద్వారా రైతులకు ఎరువులను విక్రయించటం జరుగుతుంది. అదే విధంగ దీర్ఘకాలిక (ఎల్‌టి)రుణాలు ఎకరాకు 5లక్షల రూపాయలు, పంట (క్రాప్) రుణాలు ఎకరాకు 33వేల రూపాయలు, గోల్డ్‌పై రుణాలు గ్రామునకు 3,500రూపాయలు (రేటును బట్టి) రుణాలు ఇవ్వటం జరుగుతుందన్నారు. అదే విధంగ ఈ సంఘంలో లాకర్ సౌకర్యం కూడ కల్పించినట్లు సభ్యులుగా ఉన్న సంఘం రైతులు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి కోరారు. అయితే ఈ సంఘం నష్టాల ఊబి నుంచి గట్టెక్కినట్లు 2021-22సంవత్సరంనకు గాను ఆడిట్ లెక్కల ప్రకారం రూ.38,23,336.97 లాభం వచ్చినట్లు లాభాల దిశలో పయనిస్తుందని చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, సిఇఓ వి.నర్సింలు నివేదిక ద్వారా సర్వ సభ్య సమావేశంలో ఇటీవలనే వివరించటం జరిగింది. ప్రజాప్రతినిధుల, సంబంధిత శాఖల అధికారులు, ఫైనాన్స్ బ్యాంకు అధికారుల, సంఘ పాలకవర్గం, సభ్యుల రైతుల సహకారంతో సంఘం పురోభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వివరించారు. సంఘం పరిధిలో ఉన్న గ్రామాల రైతుల కోసం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల నుంచి వరిధాన్యంను ప్రభుత్వం తరపున వారి సూచనల మేరకు కొనుగోలు చేయటం జరుగుతుందని అన్నారు. శామీర్‌పేట రైతు సేవా సహకార సంఘం రాజీవ్‌రహదారికి పక్కనే ఉండటం, కింద షాపింగ్ కాంప్లెక్స్ ఉండి పై అంతస్థులో సంఘం నూతన భవనం (సొసైటీ) నూతన కార్యాలయంను ప్రారంభించటం జరిగింది. అదే విధంగ సంఘం ఆధ్వర్యంలో నూతన గోదామును కూడ నిర్మించి ప్రారంభించుకోవటం జరిగింది. గత పాలకవర్గం అప్పటి సంఘం చైర్మన్ వంగ పెంటారెడ్డి, వైస్‌చైర్మన్,డైరక్టర్ల ఆధ్వర్యంలో సంఘం స్థలంలో కింద షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి ప్రారంభించగా , ఈ పాలకవర్గం 2020ఫిబ్రవరి 16వ తేదీన బాధ్యతలు చేపట్టింది. ఈ పాలకవర్గం చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, వైస్‌చైర్మన్, డైరక్టర్ల ఆధ్వర్యంలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌పై అంతస్థులో సంఘం (సొసైటీ) నూతన కార్యాలయం,ఆఫీస్ చైర్మన్ ఛాంబర్, సిఇఓ ఛాంబర్, క్యాష్‌కౌంటర్, పాలవర్గం సమావేశం గది, సభ్యులుగా ఉన్న రైతుల వేచి ఉండే విధంగ కార్పోరేట్ స్థాయిలో సంఘం భవనంను నిర్మించటం జరిగింది. ఇటీవలనే రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డి విచ్చేసి సంఘం నూతన కార్యాలయంను, గోదాంను ప్రారంభించిన సంగతి తెలిసిందే. భూమి కల్గి ఉండి రైతుల వాటా ధనం సభ్యత్వ రుసుం 300రూపాయలకు పైన ఉన్న వారు గత ఎన్నికల్లో 1613మంది రైతులు సంఘ సభ్యులుగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ పాలకవర్గం ఐదేళ్ల పాటు ఫిబ్రవరి 2025సంవత్సరం వరకు కొనసాగనున్నారు. ప్రస్తుతం 2022సెప్టెంబరు 30వరకు ఎ క్లాస్ సభ్యులు 1985 మంది ఉన్నట్లు తెలిపారు. ఈ సంఘం 1977సంవత్సరంలో ప్రారంభమై లావాదేవీలు ఆరంభించటం జరిగింది. ఈ సంఘం పరిధిలో 28గ్రామాలు ఉండగ వీటిలో శామీర్‌పేట మండలంలో 6గ్రామాలు, మూడుచింతలపల్లి మండలంలో 17గ్రామాలు, కీసర మండలంలోని 4 గ్రామాల, తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో 1గ్రామం ఉంది. శామీర్‌పేట రైతు సేవా సహకార సంఘంనకు పూర్వ వైభవం రానుందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

## పూర్వ వైభవం సాధనే లక్ష్యంగా ముందుకు సాగండి

- కల్వకుర్తి తెలుగుతమ్ముళ్ళకు రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడి పిలుపు



టీడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను సన్మానిస్తున్న కల్వకుర్తి కోఆర్డినేటర్ ఆండేకర్ యాదిలాల్

**ఆమనగల్లు, ఏప్రిల్07, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలో తీసుకువెళ్ళి వారిని చైతన్యవంతులను చేయాలని టీడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ పిలుపు ఇచ్చినట్లు కల్వకుర్తి టీడీపీ కోఆర్డినేటర్ ఆండేకర్ యాదిలాల్ తెలిపారు. తెలంగాణలో టీడీపీకి బలమైన క్యాడర్ ఉందని, సమన్వయం, ఐక్యమత్యంతో పనిచేస్తూ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని ఆయన కోరినట్లు యాదిలాల్ తెలిపారు. శుక్రవారం కల్వకుర్తి టీడీపీ కోఆర్డినేటర్ ఆండేకర్ యాదిలాల్ నేతృత్వంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల టీడిపి నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను హైదరాబాద్ నగరంలో ప్రత్యేకంగా కలుసుకున్నారు. ఈమేరకు అధ్యక్షుడిని యాదిలాల్ శాలువా కప్పి సన్మానించారు. అనంతరం జ్ఞానేశ్వర్ కల్వకుర్తి నియోజకవర్గంలో పార్టీ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. కల్వకుర్తిలో పార్టీకి ఉన్న బలాన్ని తిరిగి సాధించాలని సూచించారు. గ్రామ గ్రామాన తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు, అభిమానులు ఉన్నారని వారిని ఉత్సాహంగా పార్టీ కోసం కృషి చేసేలా సమన్వయంతో ముందుకు సాగాలని సూచించినట్లు యాదిలాల్ తెలిపారు. తెలంగాణ టీడీపీ నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశంపార్టీ కార్యక్రమాన్ని ఉధృతం చేసి ప్రజలను కలుసుకోవాలన్నారు. నియోజవర్గంలో జరుగుతున్న ఇంటింటికి తెలుగుదేశంపార్టీ కార్యక్రమాలను, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో టీడీపి ప్రభుత్వ పాత్రను ప్రజలకు వివరిస్తున్న తీరును కోఆర్డినేటర్ యాదిలాల్ రాష్ట్ర అధ్యక్షుడికి వివరించారు. కార్యక్రమంలో టీడీపి సీనియర్ నాయకులు కండె సత్యం, గాజుల పద్మనాభం, మామిడిశెట్టి యాదగిరి, కాలె మల్లయ్య, గుండ్రాతి కుమార్‌గౌడ్, పూసలి వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

## తాటాకు చప్పుళ్లకు అక్రమ కేసులకు భయపడం

-బిజెపి నేత తల్లోజు ఆచారి

**శంషాబాద్ ఏప్రిల్7,ప్రభాతవార్త :** నమ్మిన సిద్ధాంతాల కోసం 30 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించిన వీరసావర్కర్ వారసులం బీఆర్ఎస్ పెట్టే కేసులకు జైలుకు వెళ్లడానికి భయపడే వాళ్లం కాదని బిజెపి రాష్ట్ర నాయకుడు బీసి కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి స్పష్టం చేశారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి నాయకుడు బుక్క వేణుగోపాల్ శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన గ్రామ గ్రామానికి ఓబిసి ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ప్రారంభించిన కార్యక్రమానికి ఆయనతో పాటు మాజీ ఎంపి బూర నర్సయ్య ,రాష్ట్ర బిజెపి ఓబిసి సెల్ అధ్యక్షుడు ఆలే భాస్కర్ రాజ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తల్లోజు ఆచారి మాట్లాడుతూ...రాష్ట్ర నియంత పాలన సాగుతున్నదని నిప్పులు చేరిగారు.ముఖ్యమంత్రి కెసిఆర్ కల్వకుంట్ల కుటుంబ రాష్ట్రాన్ని దోచుకుంటున్నదని ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపుతున్నారని ఆరోపించారు.నమ్మిన సిద్ధాంతం కోసం అనేక సంవత్సరాలు జైల్లో ఉన్న వీరసావర్కర్ వారసులమని ఇలాంటి తాటాకు చప్పులకు బెదిరిపోయేది బిజెపి కాదని ఆయన స్పష్టం చేశారు.బీఆర్ఎస్ పార్టీ తొమ్మిదేళ్ల పాలనలో బిసిలకు తీరని అన్యాయం జరుగుతున్నదని ధ్వజమెత్తారు.9 ఏళ్లలో బీసిలకు రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని ప్రధానమంత్రి నేతృత్వంలో అనేక పథకాలు అమలు చేస్తున్నప్పటికి వాటిని రాష్ట్రంలో అమలు చేయడం లేదని ప్రచారంలోకి కూడా రాకుండా కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు.మాజీ ఎంపి బుర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ...బీఆర్ఎస్ పాలనలో బీసిలు ఎంతో అన్యాయానికి గురవుతున్నారని వారికి మేలు చేయాలని ఆలోచన ప్రభుత్వానికి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో ఏ ప్రభుత్వం కూడా బీసిల పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించలేదని మరోసారి బీఆర్ఎస్‌కు ఓటు వేసేనత బీసిల బతుకులు అగమ్యగోచరంగా తయారవుతాయని హెచ్చరించారు.బీఆర్ఎస్ పార్టీని కూకటివేళ్లతో పెగలించి బిజెపికి పట్టం కట్టాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహ రెడ్డి,మాజీ అధ్యక్షుడు అంజన్ కుమార్ గౌడ్,స్థానిక సర్పంచ్ సునిగంటి సిద్దులు ,ఎంపిటిసి గౌతమి అశోక్,మండల బీజెవైఎం అధ్యక్షుడు ఎంపిటిసి ప్రవీణ్ కుమార్,పార్టీ నాయకులు బండ్లగూడ కార్పొరేటర్ భూపాల్ గౌడ్,బుక్క కృష్ణ,నాన్న వాళ్ల కుమార్ యాదవ్,బెండ కుమార్ యాదవ్,కొమురయ్య,మల్లారెడ్డి,పాశం శ్రీధర్,చంద్రశేఖర్ గౌడ్,మల్చలం మోహన్ రావు,కనకమామిడి కిట్టు,పర్వతం వినోద్, పాండు గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తల్లోజు ఆచారి

## సెల్‌టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని వినతి



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్ 9వ వార్డు పరిధిలో ఏర్పాటు చేస్తున్న ఎయిర్‌టెల్ సెల్ టవర్ పనులను వెంటనే నిలిపివేయాలని స్థానికులు మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, కమీషనర్ వేమనరెడ్డిలను కలిసి వినతిపత్రాలు అందజేశారు. సర్వేనంబర్లు 130, 131 లోని మేడపాటినగర్‌లో ప్రభావతి ఇంటి (4-483/4) పైన ఎయిర్‌టెల్ సెల్‌టవర్ నిర్మాణం చేస్తున్నారని టవర్ వద్ద ప్రజల ఆరోగ్యానికి నష్టం కల్గుతుందని తెలిపారు. స్థానికులు మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఆయనతో పాటు మున్సిపల్ కార్యాలయానికి వచ్చి సెల్‌టవర్ ఆపివేయాలని వినతిపత్ర ం అందజేశారు. సమీపంలో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయని సెల్‌టవర్ వద్ద రేడియేషన్ ప్రభావంతో ఇబ్బందులు వస్తాయని వారు వాపోయారు. ఈకార్యక్రమంలో మాజీ వార్డు సభ్యురాలు అబ్బగోని మీనా, ఈడబ్ల్యుఎస్‌కాలనీ అధ్యక్షులు కేశవపట్నం అంజనేయులు, నాయకులు శశిధరన్, బర్ల రాధాకృష్ణ, కుతుబుద్దీన్, రామకృష్ణ, గఫార్, ఆనంద్‌రెడ్డి, శనవాజ్, శ్రావణి, సరస్వతీ, సుజాత, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీతోనే ప్రగతి

- విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి.

**తాండూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త: :**
తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీతోనే ప్రగతి సాధ్యమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరులో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో తాండూరు మండల బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి సబితారెడ్డి హాజరయ్యారు. వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీతోనే ప్రగతి సాధ్యమని అన్నారు. సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారన్నారు. తాండూరు ప్రాంతానికి వచ్చినప్పుడల్లా తన పుట్టింటికి వచ్చిన అనుభూతి కలుగుతుందని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఎంత పెద్ద ఎత్తున ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి తన సత్తా ఏంటో నిరూపించుకున్నారని అన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో నఅన్ని వర్గాల ప్రజలకు బిఆర్ఎస్ ఫలాలు అందుతున్నాయని తెలిపారు. తాండూరు ప్రాంత అభివృద్ధికి ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ముఖ్యమంత్రిని ఒప్పించి రూ.135కోట్ల నిధులు తీసుకురావడం అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో తాండూరు ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పరిచేందకు తన వంతు సహకారం అందజేస్తానని తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. గత ఐదు రోజులుగా తాండూరు మండలంలోని అన్ని గ్రామాలలో పల్లెపల్లెకు పైలట్ కార్యక్రమంలో భాగంగా పర్యటించి ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఆత్మీయ సమ్మెళనానికి వచ్చిన నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అనిల్ ఎన్నిక



**తలకొండపల్లి ఏప్రిల్7,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండలంలోని జూలపల్లి గ్రామానికి చెందిన భద్రమోని అనిల్ మండల యువజన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూర్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భగవాన్ రెడ్డి చేతుల మీదుగా అనిల్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ , యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రవీందర్ యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, మండల మైనార్టీ అధ్యక్షుడు ఆరిఫ్ మాజీ ఉప సర్పంచ్ చెన్న కేశవులు, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, వెంకటేష్, శశిధర్ రెడ్డి, షఫీ, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్‌ఫ్రైడే



మరియాపురంలో ప్రత్యేక ప్రార్ధనలు చేస్తున్న క్రైస్తవులు

**షాబాద్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** క్రైస _వులు జరుపుకునే ప్రధాన వేడుకల్లో గుడ్ ఫ్రైడేను శుక్రవారం మండలం లో మరయాపురం, కేశవగూడ, షాబాద్, బోనగిరిపల్లి, మద్దూర్ తదితర గ్రామాల్లో క్రైస్తవులు ఉదయం నుండి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఏసుక్రీస్తు త్యాగానికి ప్రతీకగా గుడ్ ఫ్రైడేను జరుపుకుంటామని ఫాస్టర్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల క్రైస్తవులు పాల్గొన్నారు.

## గ్రామాలకు పాకిన బలగం సినిమా

**-కంట తడిపెడుతున్న ప్రజలు**

**-భారీ సంఖ్యలో పాల్గొని సినిమాను చూస్తున్న జనాలు**

**-గ్రామపంచాయతీ, ప్రధాన చౌరస్తాల వద్ద ఏర్పాట్లు**

**శామీర్‌పేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

బలగం సినిమా గ్రామాలకు పాకింది. బలగం సినిమా చూసిన వారంత కంటతడి పెట్టుకుంటూ ఉండటం విశేషంగ చెప్పవచ్చు. ఉచితంగా గ్రామాల్లో బలగం సినిమా చూడటానికి ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు ఏర్పాట్లు చేయటంతో ఆ సినిమాను చూసిన వారంత కంటతడి పెట్టుకుని వీక్షిస్తున్నట్లు స్పష్టం అవుతుంది. బలగం సినిమా చర్చనీయాంశంగ మారటంతో పాటు మాద్యమాల్లో, సోషల్‌మీడియాలోనూ బలగం సినిమా దృశ్యాలు, పాటలు చక్కర్లు కొడుతుండటంతో అందరి దృష్టి బలగం సినిమాపైనే పడిందని స్పష్టం అవుతుంది. ఈ నేపథ్యంలో శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల్లో అయితే ప్రజాప్రతినిధుల ప్రోత్సాహంతో గ్రామపంచాయతీల వద్ద, ప్రధాన చౌరస్తాల వద్ద నిర్వాహకులు ప్రొజెక్టర్స్ స్క్రీన్స్ ఏర్పాటు చేయించి బలగం సినిమాను ప్రజలకు ఉచితంగ చూపిస్తున్నారు. గ్రామాల ప్రజాప్రతినిధులు బలగం సినిమాను ప్రజలకు ఉచితంగ చూపించటానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటు ఆ ఖర్చును కూడ భరించి ప్రజలకు ఏర్పాట్లు చేసి ఆ సినిమాలను చూపించటం విశేషంగ చెప్పవచ్చు. గ్రామాల్లో దండోరా వేయించి బలగం సినిమాను చూడాలని ప్రజలు పాల్గొనాలని సూచించటంతో గ్రామంలోని ప్రతి వార్డుల నుంచి గ్రామపంచాయతీలకు, గ్రామ ప్రధాన చౌరస్తాలకు చేరుకుని ఆ సినిమాను వివిధ గ్రామాల్లో వీక్షిస్తున్నారు. ఆసక్తిని చూపి భారీ సంఖ్యలో విచ్చేసి జనాలు బలగం సినిమాను చూస్తు కంట తడిపెడుతున్నారు. గ్రామంలో జరిగిన సంఘటనలు గ్రామీణ ప్రాంతంలోని సాంప్రదాయాలను, భాషను చూసి ఆ సినిమాలో కథల తరహాలో చూపిస్తుండటంతో కలత చెంది నాటి బాధలను ప్రజలు చూసి దిగమింగుకుంటున్నారు. ఓ కుటుంబానికి చెందిన బలగం సినిమా కావటంతో ప్రతి ఇంటా ఈ విషయం చర్చనీయాంశంగ మారింది. సంబంధాలు, ప్రేమాను బంధాలు, ఆప్యాయత, ఆస్థులు, డబ్బు పలు అంశాలుగా జరిగిన సంఘటనలు చూస్తూ ప్రజలు కంటతడి పెడుతూ కనిపిస్తున్నారు. రోజురోజుకు అన్ని గ్రామాలకు కూడ బలగం సినిమా ప్రజలు చూడటానికి పాకనున్నట్లు చెప్పవచ్చు. ప్రజాప్రతినిధులే స్వయంగ గ్రామాల్లో ఖర్చును భరించి ప్రజలకు ఉచితంగ బలగం సినిమాను చూపిస్తున్నట్లు పేర్కొనటం ప్రాధాన్యతను సంతరించుకుంది.

## ప్రతి ఒక్కరికి దైవభక్తి కలిగి ఉండాలి



ఆర్థిక సహాయం అందజేస్తున్న టీపీసీసీ కార్యదర్శి రాంరెడ్డి

**షాబాద్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరికి దైవభక్తి కలిగి ఉండాలని టీపీసీసీ కార్యదర్శి రాంరెడ్డి తెలిపారు. మాచన్‌పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్పస్వామి సన్నిదానానికి శుక్రవారం టీపీసీసీ కార్యదర్శి రాంరెడ్డి తనవంతు సాయంగా రూ.60వేలు ఆర్థిక సహాయం గ్రామస్థులకు చెక్కును అందజేశారు. ఈసందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ.... అయ్యప్పస్వామి సన్నిదానానికి టీపీసీసీ కార్యదర్శి రాంరెడ్డి ఆర్థిక సహాయం అందించడం చాలా గొప్ప విషయమన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్తయ్య, గ్రామస్థులు మోహన్‌రెడ్డి, కుమార్, గిరిష్, రాజశేఖర్‌గౌడ్, నరేందర్‌గౌడ్, చంద్రశేఖర్, విష్ణు, యువకులు తదితరులు ఉన్నారు.

## బిజెవైఎం నాయకుల సేవా కార్యక్రమాలు

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** ఈనెల 6 నుంచి 14 వరకు సామాజిక న్యాయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఘట్‌కేసర్ మున్సిపల్ బిజెవైఎం అధ్యక్షులు కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో శు క్రవారం బిజెపి యువమోర్చ ఆధ్వర్యంలో రోడ్లను శుభ్రం చేసి సహపంక్తి భోజనాలు చేశారు. సామాజిక న్యాయ వారోత్సవాల్లో భాగంగా అంబేద్కర్‌నగర్‌లోని రోడ్డును నాయకులు చీపుర్లతో శుభ్రం చేసి అదేకాలనీలో మామిండ్ల శంకరయ్య ఇంట్లో కార్యకర్తలతో కలిసి భోజనాలు చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ బిజెవైఎం అధ్యక్షులు కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, ప్రధానకార్యదర్శులు సురేంద్ర, సుధాకర్, అనిల్, హరీష్, చంద్రకాంత్, సాయికుమార్‌లు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ అంబేద్కర్‌నగర్‌లో సహపంక్తి బోజనాలు చేస్తున్న బిజెవైఎం నాయకులు

# మెదక్ నియోజకవర్గంలో రోహిత్‌కు ఘనస్వాగతం

**మెదక్ అర్బన్/మెదక్ రూరల్, ఏప్రిల్7 ప్రభాతవార్త:**

మా కుటుంబానికి రాజకీయ భిక్ష పెట్టింది మెదక్ ప్రాంత ప్రజలే అని మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధినేత మైనంపల్లి రోహిత్ అన్నారు. శుక్రవారం మెదక్ నియోజకవర్గం నుంచి అధికార భారత రాష్ట్ర సమితి పార్టీ నుండి టికెట్ ఆశిస్తున్న మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధినేత మైనంపల్లి రోహిత్‌కు మెదక్‌నియోజకవర్గంలో ఘన స్వాగతం లభించింది. బిఆర్ఎస్ పార్టీ నుండి మల్కాజిగిరి ఎమ్మెల్యేగాఉన్న మైనంపల్లి హనుమంతరావు కుమారుడే ఈ మైనంపల్లి రోహిత్. మైనంపల్లి హనుమంతరావు తన స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా మెదక్ నియోజకవర్గంలో గణనీయమైన సేవలు అందించారు. ప్రస్తుతం డాక్టర్ మైనంపల్లి రోహిత్ మెదక్ నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు నియోజకవర్గంలో ప్రవేశించిన రోహిత్ కాన్వాయ్‌కి స్థానిక నేతలు అపూర్వ స్వాగతం పలికారు. వందలాది వాహనాలతో హైదరాబాద్ నుండి భారీ కాన్వాయ్‌తో చిన్నశంకరంపేట చేరుకున్న రోహిత్ అక్కడి



ప్రజలకు అభివాదం చేస్తున్న మైనంపల్లి రోహిత్

ప్రజలు, యువకులు, నాయకుల నుండి స్వాగతం స్వీకరించి మెదక్ బయలుదేరారు. మెదక్ పట్టణ శివారులో మైనంపల్లి కాన్వాయ్‌కు వేలాది ద్విచక్ర వాహనాలు, వేలాది మంది యువకులు ఘన స్వాగతం పలికారు. కొంత కాలం తరువాత మైనంపల్లి ఆర్గనైజేషన్ మెదక్ నియోజకవర్గంలో తమ సేవలను విస్తృతపరచడానికి రావడం పట్ల ఈ ప్రాంత ప్రజల్లో సంతోషం నెలకొంది. మైనంపల్లి రోహిత్‌కు జేజేలు పలుకుతూ వెల్‌కమ్ చెప్పారు. రాచపల్లి శివరులో ప్రారంభమైన ర్యాలీ పిల్లికొటాల్, వెల్‌కమ్ బోర్డ్, ఎంజీరోడ్, రాందాస్ చౌరస్తా, కొత్త బస్టాండ్ మీదుగా రామాలయం నుండి తిరిగి సాయి బాలాజీ గార్డెన్‌కు చేరుకుంది. అక్కడ ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చి వారికి రంజాన్ తోఫాలు అందజేశారు. మైనంపల్లి రోహిత్ కోదండ రామాలయంలో ప్రధానాచార్యులు మధుపంతులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

అలాగే చర్చిలో ప్రార్థనలు నిర్వహించారు. ట్రాఫిక్ క్లియర్‌చేయడానికి పోలీసులు చాలా ఇబ్బందులు పడాల్సి వచ్చింది. దారిపొడుగునా మైనంపల్లికి ప్రజలు పూలు చల్లుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ మైనంపల్లి సేవా సంఘం 1997లో స్థాపించబడి లక్షలాది మందికి సేవలందించడం జరిగిందన్నారు మెదక్ నెక్స్ట్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అంటూ ఫ్లెక్సీలను యువకులు వాహనాలకు పెట్టుకున్నారు. మైనంపల్లి పర్యటనతో ఈ ప్రాంత ప్రజల్లో ముఖ్యంగా యువకుల్లో ఆనందం నెలకొంది.



ఆహ్వాన పత్రికను అందిస్తున్న దృశ్యం

## విగ్రహ ప్రతిష్టాపనకు ఆహ్వానం

**దుబ్బాక, ఏప్రిల్ 7, ప్రభాతవాత్త:** దుబ్బాక పట్టణంలో ఏప్రిల్ 17న శ్రీరాజ మహదూర్ కోత్వాల్ వెంకటరామారెడ్డి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యాతిధిలుగా పాల్గొనాలని శుక్రవారం హైదరాబాద్‌లో దుబ్బాక రెడ్డి సంఘం ఆధ్వర్యంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్‌రావు, కొండ విశ్వేశ్వర్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలసి ఆహ్వానిస్తూ పత్రికను అందించారు.

## 11న రెడ్డి కార్పొరేషన్ కోసం నిరసన దీక్ష



మాట్లాడుతున్న రెడ్డి జెఎసి నాయకులు

**కొండపాక, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకై ఈ నెల 11న సిద్దిపేటలో నిరసన దీక్ష చేపట్టనున్నట్లు రెడ్డి జెఎసి జిల్లా అధ్యక్షుడు అయిలెని మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వెలికట్ట క్రాస్‌రోడ్డు వద్ద ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రెడ్డి కార్పొరేషన్ కోసం హామీ ఇచ్చి నాలుగు సంవత్సరాలు గడిచిపోతున్నా అమలుకు నోచుకోవడంలేదని, ఎన్నికల్లో రెడ్డిల ఓట్ల కోసమే బిఆర్ఎస్ ప్రభుత్వం మాట్లాడుతున్నట్లుగా కనిపిస్తుందన్నారు. రెడ్డిల్లోనూ రెండు పూటల తిండిలేని పేదలు ఉన్నారని తెలిపారు. ఆర్థిక పరిస్థితులు సరిగాలేక చదువులకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెడ్డిలను ప్రభుత్వం చిన్న చూపు చూడడం బాధకరమన్నారు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసే వరకు పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. 11న జరిగే దీక్షతోనైన ప్రభుత్వం దిగి వస్తుందని అశ ఉందన్నారు. 11న జరిగే నిరసన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి రెడ్డిలు ఆధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం రాష్ట్ర కార్యదర్శి మహెందర్‌రెడ్డి, జిల్లా గౌరవధ్యక్షుడు రాజలింగరెడ్డి, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు సుధాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శశికళ, లక్ష్మారెడ్డి, అరుణరెడ్డి, ఉమారెడ్డి, కొండపాక మండల అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, గాడిపల్లి అరుణరెడ్డి, మహెందర్‌రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మైనంపల్లి రోహిత్ ర్యాలీకి తరలివెళ్లిన యువకులు

**రామాయంపేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్మన్ మైనంపల్లి రోహిత్ రోడ్‌షో కోసం శుక్రవారం రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామం నుండి పెద్దఎత్తున యువత బైక్‌ర్యాలీగా వెళ్లారు. దామరచెరువు సర్పంచ్ పడాల శివప్రసాద్‌రావు, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు వగ్గు శ్రీకాంత్‌సాగర్ ఆధ్వర్యంలో 300 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, ఇతరులు బైక్‌లపై తరలివెళ్లారు. మెదక్‌కు తరలివెళ్లిన వారిలో గిరిజన సంక్షేమ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు బాన్సిరాథోడ్, రోహిత్ అన్ని యువ సైన్యం అధ్యక్షుడు శ్రీకాంత్ సాగర్ (చింటు), బిఆర్ఎస్ అధ్యక్షుడు కమ్మరి రమేష్, ఎంఎస్ఎస్ఓ సభ్యులు శశిధర్, శ్యామ్‌ప్రసాద్, శ్యామ్‌రాజ్, భారత్, శ్రీను, సురేందర్‌తో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల యువత అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్లారు.



రోహిత్ ర్యాలీలో పాల్గొన్న రామాయంపేట మండల యువకులు



చిన్నశంకరంపేటలో కార్యకర్తలకు అభివాదం చేస్తున్న మైనంపల్లి రోహిత్

## బైక్ ర్యాలీకి తరలి వెళ్లిన రోహిత్ సేన

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** నియోజకవర్గ అభివృద్ధికి తాను ఎల్లప్పుడు ముందుండే వ్యక్తినని మైనంపల్లి సోషల్ సర్వీస్ చైర్మన్ మైనంపల్లి రోహిత్ తెలిపారు. శుక్రవారం చిన్నశంకరంపేట పట్టణంలో నిర్వహించిన కార్యకర్తల బైక్ ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ప్రజల ఆదరణ, అండ తనకు ఎల్లప్పుడు ఉంటే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతానని ఆయన తెలిపారు. అనంతరం చిన్నశంకరంపేట పట్టణ పద్మనాభ స్వామి గుట్ట వద్ద నుండి ప్రారంభమైన బారీ బైక్ ర్యాలీ గవ్వలపల్లి, మాందాపూర్ మీదుగా మెదక్ పట్టణం వరకు చేరుకుంది.

## మాజీ ఎంపిటిసి యాదగిరికి ఘన నివాళి



పొల్కంపల్లి యాదగిరి చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న నాయకులు

**కొండపాక, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపిటిసి పొల్కంపల్లి యాదగిరి దశదిన కర్మ కార్యక్రమంలో ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పాల్గొని ఆయన పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు. గురువారం ఓ పంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డితో కలిసి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన మరణం పార్టీకి తీరనిలోటన్నారు. కార్యక్రమంలో సర్పంచుల పోరం జిల్లా అధ్యక్షుడు అరెపల్లి మహదేవ్, అత్మ కమిటీ చైర్మన్ గుండా రంగారెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, డిసిసిబి జిల్లా డైరెక్టర్ అంజిరెడ్డి, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, బాలబ్రహ్మం, అనంతుల నరేందర్, ఇండ్ల కనకయ్య, అహ్మద్, పొల్కంపల్లి నరేందర్, రాజలింగం, లింగారెడ్డి, ఇండ్ల కనకయ్య, సర్పంచ్ పొల్కంపల్లి జయంతి తదితరులు పాల్గొన్నారు.

## 12వ రోజుకు చేరిన రెవెన్యూ డివిజన్ నిరాహార దీక్షలు

### మద్దతు తెలిపిన సగర సంఘం

**రామాయంపేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలనే డిమాండ్‌తో అఖిలపక్షం నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి 12వ రోజుకు చేరుకుంది. పట్టణంలోని సగర సంఘం సభ్యులు రెవెన్యూ దీక్షకు మద్దతు ప్రకటిస్తూ దీక్షలో కూర్చున్నారు. ఉదయాన్నే చిత్తారమ్మ దేవాలయం నుండి ర్యాలీగా బయలుదేరిన వారంతా సిద్దిపేట చౌరస్తాలోని వివేకానంద విగ్రహానికి పూలమాలు వేసి అక్కడినుండి మెదక్ చౌరస్తాకు చేసుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి అనంతరం నిరాహారదీక్షకు కూర్చున్నారు. ఈ సందర్భంగా సగర సంఘం నాయకులు మాట్లాడుతూ రామాయంపేటను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేసే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని, డివిజన్ వచ్చే వరకు మా సంఘం మద్దతు జేఏసీకి ఉంటుందని సగర సంఘం పెద్దలు అన్నారు. కార్యక్రమంలో సగర సంఘం పెద్దలు, జేఏసీ నాయకులు పాల్గొన్నారు.



నిరాహార దీక్షలు చేస్తున్న విశ్వకర్మ సంఘం నాయకులు

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న సంజయ్‌పై చర్యలు తీసుకోవాలి

### రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్

**గజ్వేల్, ఏప్రిల్ 7 (ప్రభాతవార్త):**

విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయం ఆడుతున్న బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలని రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్ విమర్శించారు. శుక్రవారం గజ్వేల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 10వ తరగతి పేపర్ లీకేజీకి పాల్పడిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కెసిఆర్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి విద్యార్థుల జీవితాలను అడ్డం పెట్టుకొని వారి జీవితాలతో చెలగాటం ఆడుతూ తమ ఉనికిని కాపాడుకోవడానికి చిల్లర వేషాలు వేస్తున్నారని విమర్శించారు. విద్యార్థులు చదువులు పక్కనబెట్టి, ఉద్యోగాలు పక్కనబెట్టి బిజెపి జెండా పట్టుకొని కులం, మతాన్ని రెచ్చగొట్టాలని చెప్పి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. పార్లమెంట్ సభ్యునిగా జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్న వ్యక్తి దిగజారిపోయే రాజకీయాలు చేయడం చూస్తుంటే అధికారమే లక్ష్యంగా అనే చందంగా తయారైందన్నారు. పేపర్ లీకేజీ బిజెపి వాళ్ళు చేసి బిఆర్ఎస్ ప్రభుత్వానికి రుద్దడానికి నానా ప్రయత్నాలు చేశారన్నారు. ఇప్పటికైనా బండి సంజయ్ చిల్లర వేషాలు మానుకొని రాష్ట్ర



మాట్లాడుతున్న దేవి రవీందర్

అభివృద్ధి కోసం కేంద్రం నుండి నిధులు తీసుకు వచ్చి తమ చిత్తశుద్దిని నిరూపించుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్న కెసిఆర్, బిజెపి నాయకులేమో అవినీతి కులం మతం పేరుతో రాజకీయాలు చేస్తూ తమ పబ్బం గడుపుతున్నారన్నారు. బండి సంజయ్ మరోసారి ఇలాంటి కార్యక్రమాలు చేస్తే ఊరుకునేదిలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కరుణాకర్, స్వామి, నర్సింలు, సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాడిపరిశ్రమ, బీమా పథకాలపై అవగాహన



కొండాపూర్‌లో పాడిరైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లో శు క్రవారం పాడిరైతులకు పశుపోషణ అంశాలపై అవగాహన కల్పించారు. హెరిటేజ్ పాడిరైతులకు పశుపోషణ, దాణా మినరల్ మిక్చర్, క్యాల్షియం, నట్టల నివారణ మందు, రైతులకు ఉచిత ప్రమాద భీమాపై వివరించారు. తెలంగాణ రీజినల్ హెడ్ నర్సింగ్ రావు, హెరిటేజ్ ట్రస్ట్ శ్రీనివాస్‌రావులు హజరై పశువుల భీమా, పాడిరైతులకు పినిష్ బ్యాంకు ఋణాలు అందించే విధానాన్ని తెలియజేశారు. ఘట్‌కేసర్ బీఎంసీ మేనేజర్ ఎలగందుల బాలక్రిష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమం జరుగగా రైతులు దినేష్, మల్లేశ్, ఉదయ్‌కుమార్, భాస్కర్‌రెడ్డి, రమేశ్, వంశీ, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు షూ పంపిణీ

**నంగునూర్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఘనపూర్ గ్రామంలో శుక్రవారం గ్రామానికి చెందిన రఘుపతి, లడ్డు తన సొంత ఖర్చులతో సిఎం కెసిఆర్ జన్మదినం సందర్భంగా నిర్వహించే సీజన్ 3 క్రికెట్ టోర్నమెంట్‌లో క్రికెట్ అడేందుకు వెళ్తున్న 20 మంది యువకులకు షూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రఘుపతి మాట్లాడుతూ విద్యతో పాటు అటల్లో సైతం రాణించాలన్నారు. అటల పోటీలు శారీరక దృఢత్వానికి మానసిక ఉల్లాసానికి ఎంతో మేలు చేస్తాయన్నారు. కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పైలేరియా వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి : సర్పంచ్

**నంగునూర్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** పైలేరియా వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని సర్పంచ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పాలమాకుల సబ్ సెంటర్‌లో ఉప సర్పంచ్ ఓజాల్‌తో కలిసి పైలేరియా వ్యాధిగ్రస్తులకు ఎంఎండిపి కిట్లను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి పరిసర ప్రాంతాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా చూడడం ద్వారా దోమలు రాకుండా అరికట్ట వచ్చు అన్నారు. వ్యాధి సోకిన వారికి ప్రభుత్వం ఉచితంగా మందులతో పాటు కిట్టును అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎఎన్ఎం రేణుక, అశా కార్యకర్తలు బాలలక్ష్మి, కవిత, మణెమ్మతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**రాయపోల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** పేద కుటుంబాలకు అండగా ఉంటానని దుబ్బాక నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి అన్నారు. రాయపోల్‌కు చెందిన సంగం సత్తయ్య కుమార్తె సుజాత క్యాన్సర్‌తో బాధపడుతుంది. విషయం తెలుసుకున్న మామిడి మోహన్‌రెడ్డి శుక్రవారం వారి కుటుంబానికి నిత్యవసర సరుకులు, 50 కిలోల బియ్యంతో పాటు ఆర్థిక సహాయం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సత్తయ్య కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో రాయపోల్ మాజీ సర్పంచ్ శ్రీనివాస చారి, ఆత్మ కమిటీ డైరెక్టర్ మురళి, బీఆర్ఎస్ నాయకులు బాసం నర్సింహారెడ్డి, జనార్థన్‌రెడ్డి, మంజూర్, నర్సింగరావు, అర్జున్, సాయిలు, విష్ణు, ప్రవీణ్, ప్రశాంత్, షాదుల్, నవీన్, లింగం తదితరులు పాల్గొన్నారు

## సిఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

**రాయపోల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** సిఎం సహాయ నిధితో నిరుపేద కుటుంబాలకు మేలు జరుగుతుందని పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాల రవీందర్‌గౌడ్ అన్నారు. రాయపోల్ మండల పరిధిలోని మంతూర్ గ్రామానికి చెందిన దర్పిల్లి కళ్యాణికి మంజూరైన 60 వేల సిఎం సహాయ నిధి చెక్కును శుక్రవారం సర్పంచ్ వెంకట్రాంరెడ్డితో కలిసి వారికి అందజేసారు. ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అదేశాల మేరకు సిఎం సహాయ నిధి చెక్కును అందజేసినట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సంతోష్, షాదుల్, శ్రీనివాస్, నర్సింలు, నరసింహారెడ్డి, చంద్రం, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపిన ఎంపిపి

**అక్కన్నపేట, ఏప్రిల్ 7,ప్రభాతవార్త :** మండలంలోని మారుమూల తండాలకు బిటి రోడ్లు మంజూరు చేయడంతో పాటు హుస్నాబాద్‌లో ఒక కోటి రూపాయలతో నిర్మిస్తున్న బంజారా భవన్‌లో అదనపు సౌకర్యాలు ఏర్పాటు చేసుకునేందుకు మరో రెండు కోట్ల రూపాయలు కేటాయించిన మంత్రి హరీష్‌రావును ఎంపిపి మాలోతు లక్ష్మిభీలునాయక్‌లు శుక్రవారం రోజున సిద్దిపేటలోని ఆయన నివాసంలో కలిసి ప్రత్యేక తజ్ఞతలు తెలిపారు.

## ఆపదలో ఉన్న కార్యకర్తలకు అండగా నిలుస్తాం

**-ములుగు పిఎసిఎస్ వైస్ చైర్మన్ నరేష్‌గౌడ్**

**ములుగు, ఏప్రిల్ 7 (ప్రభాతవార్త):** ఆపదలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని పిఎసిఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్‌గౌడ్ తెలిపారు. శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ లలిత భర్త బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మల్లేష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబానికి శుక్రవారం లక్ష రూపాయల చెక్కును డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, రైతు సమితి అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడ్డితో కలిసి కుక్కల నరేష్‌గౌడ్ అందజేశారు. అనంతరం నరేష్‌గౌడ్ మాట్లాడుతూ ములుగు మండలంలో బుధవారం జరిగిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఇచ్చిన హామీ మేరకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. పార్టీ కార్యకర్తలకు ఇలాంటి సేవ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొమ్ము నవీన్, కనకేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దాత సహాయం అభినందనీయం

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మడూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న నల్లపోచమ్మ దేవాలయంలోని విగ్రహానికి బండారు భాస్కర్ రూ.25వేల సహాయాన్ని శుక్రవారం ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులకు అందించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఆయన హామి ఇచ్చారు.

## హనుమాన్ చాలీసా పారాయణం

**గజ్వేల్, ఏప్రిల్ 7 (ప్రభాతవార్త):** శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో లక్ష హనుమాన్ చాలీసా పారాయణం పూర్తిచేసుకున్న సందర్భంగా శుక్రవారం కేసరి హనుమాన్ దేవాలయంలో హనుమాన్ భక్తులచే హనుమాన్ చాలీసా పారాయణం గావించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శ్రీరామకోటి భక్తసమాజం అధ్యక్షుడు రామకోటి రామరాజు మాట్లాడుతూ లక్ష హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రామకోటి భక్తులు, భజన మండలి భక్తులు పెద్దఎత్తున పాల్గొని భక్తి శ్రద్ధలతో 5 రోజుల పాటు లక్షా 52వేల హనుమాన్ చాలీసా పారాయణం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కేసరి హనుమాన్ దేవాలయం అధ్యక్షుడు నాయిని ప్రతాప్‌రెడ్డి, పిచ్చయ్య, దోమకొండ శ్రీనివాస్, జయసింహరావు, రమేష్, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## గుండె పోటుతో కూలి మృతి

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** గుండె పోటుతో పరిశ్రమ కూలీ మృతి చెందిన సంఘటన మండల పరిధి కామారం గ్రామ శివారులోని శుక్రవారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ సుభాష్‌గౌడ్ కథనం ప్రకారం బిహర్ రాష్ట్రానికి చెందిన లాలు ప్రసాద్, అశోక్ ప్రసాద్, చున్ను ప్రసాద్ అన్నదమ్ములు. వీరు శివారులో ఉన్న ఓ స్టీల్ పరిశ్రమలో గత 15 సంవత్సరాలుగా కూలీ పనులు చేసుకుంటూ ఉన్నారు. రిశ్రమలోని గదిలో ఉంటూ విదులకు వెళ్లి వస్తుంటారు. గురువారం రాత్రి 8 గంటలకు అశోక్ ప్రసాద్ (45), పరిశ్రమలో ఎప్పటిలాగే కూలి పనులకు వెళ్లాడు. అర్ధరాత్రి 12 గంటల సమయంలో అశోక్ ప్రసాద్ తీవ్ర అస్వస్థతకు లోనై అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. తోటి కార్మికులు గమనించి పరిశ్రమ యజమాన్యానికి, సోదరులకు సమాచారం అందించారు. చెగుంటలోని ప్రవేటు ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు పరిశీలించి అశోక్ కుమార్ గుండె పోటుతో మృతి చెందినట్లు వారు తెలిపారు. సోదరుడు లాలు ప్రసాద్ ఫిర్యాదు మెరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుభాష్‌గౌడ్ తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



లబ్ధిదారుడికి చెక్కు అందజేస్తున్న శ్రీనివాస్ రెడ్డి

**తలకొండపల్లి ఏప్రిల్7, ప్రభాతవార్త :** ఆపదలో ఉన్నవారికి సిఎంఆర్ఎఫ్ పథకం వరంగా మారిందని ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తలకొండపల్లి మండలంలోని పాతకోట తండా గ్రామానికి చెందిన పాత్లావత్ మల్లేష్‌కి సిఎం సహాయ నిధి నుండి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరైన 20వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును నాలాపురం శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలివేలు జీర్యా నాయక్, టీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గోపి నాయక్, పాండు నాయక్, పాల్గొన్నారు.

### నేడు మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**తలకొండపల్లి ఏప్రిల్7, ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, జడ్పిచైర్మన్ అనిత రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు బీఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ కుమ్మరి శంకర్ పేర్కొన్నారు. కావున ఈ కార్యక్రమాలకు మండల, గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొని హాజరై విజయవంతం చేయాలని శంకర్ పిలుపునిచ్చారు.

### మారుమూల గిరిజన తండాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా : సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**తలకొండపల్లి ఏప్రిల్7, ప్రభాతవార్త :**
విద్యా, వైద్యం ఉపాధితో పాటు దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, గత ఎనిమిది నెలల నుండి నియోజకవర్గంలో ప్రతి పల్లె పల్లెను ప్రతి గిరిజన తండాను సందర్శిస్తూ ప్రజల యొక్క సమస్యలను తెలుసుకుంటూ వారి సమస్యల పరిష్కారానికి మౌలిక సదుపాయాల ఏర్పాటుకు నిరంతరం ప్రయత్నం చేస్తున్నామని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తలకొండపల్లి మండల పరిధిలోని పాతకోట తండా గ్రామపంచాయతీలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా తండా ప్రజల కోరిక మేరకు హనుమాన్ గుడికి గేల్స్, బండలు పెయింటింగ్, తదితర నిర్మాణానికి సహకారం అందిజేస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా తాగునీటి కోసం శుద్ధ జల ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. తర్వాత ఐక్యత ఫౌండేషన్ సహకారంతో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి పికెటీ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ క్రీడాకారులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలివేల జీర్యా నాయక్, ఉప సర్పంచ్ గురుసింగ్, వార్డు మెంబర్లు, తండా పెద్దలు దేశ్యా నాయక్, వాచ్య నాయక్, శ్రీను నాయక్, గ్రామస్తులు, యువకులు, ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

**లక్ష్మణ్ నాయక్ తండాలో :** మండల పరిధిలోని పూల్‌సింగ్ తండా గ్రామ పంచాయతీలోని లక్ష్మణ్ నాయక్ తండా పర్యటనలో భాగంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు నిర్మాణం జరుగుతున్న హనుమాన్ గుడి నిర్మాణానికి తమ ఫౌండేషన్ ద్వారా రెండో విడతగా 1లక్ష రూపాయలు విరాళాన్ని సర్పంచ్ మరియు ఆలయ కమిటీ సభ్యులకు రాఘవేందర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా తండావాసులు రాఘవేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత రాజు నాయక్, గౌరిపల్లి సర్పంచ్ అనురాధ నరేందర్ గౌడ్, వార్డుమెంబర్ శ్రీను, లక్ష్మణ్, దాస్య, శంకర్, రాజు, బిచ్య, రమేష్, శ్రీను, చందర్, గ్రామస్తులు, ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### బొగ్గులగుట్ట శ్రీ సీతారామ జాతర ఉత్సవంలో పాల్గొన్న మల్‌రెడ్డి అభిషేక్



మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డిని శాలువాతో సన్మానించిన గ్రామశాఖ కాంగ్రెస్ నాయకులు

**యాచారం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**
మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ బొగ్గులగుట్ట శ్రీ సీతారామ జాతర ఉత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నాయకుల ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తనయుడు మల్‌రెడ్డి అభిషేక్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి తన వంతుగా రూ. 5116 విరాళంగా అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ గండికోట యాదయ్య అభిషేక్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కనమోని అశోక్, కాసాని వెంకటయ్య, రత్నాల జంగయ్య, నాగిళ్ల బుచ్చయ్య, పట్నం యువజన నాయకుడు ఎన్ను భరత్‌రెడ్డి, శ్యామ్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి పాశం జయప్రకాష్, దేరంగుల కొండలు, కంబాలపల్లి రమేష్, కృష్ణ యాదవ్, కిషన్‌నాయక్, రవికుమార్, దుర్గల నవనీత, సాయి సంజు, చుట్టుపక్కల గ్రామాల పార్టీ నాయకులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

### ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడిగా గణేష్ నాయక్ నియామకం

**యాచారం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**
ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడిగా మంథన్‌గౌరెల్లి గ్రామానికి చెందిన సపావత్ గణేష్‌నాయక్‌ను నియమిస్తూ బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ గిరిజనుల సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. ఈ నియామక పత్రాన్ని రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్యతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా నాయకులు గోగికర్ రమేష్, మాజీ సర్పంచ్ విజయ్‌కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు నక్క శ్రీనివాస్‌యాదవ్, మల్కీజ్‌గూడ ఉపసర్పంచ్ పల్లపు నరేష్, ఉపాధ్యక్షులు పత్తి రాజు, బీజేవైఎం నాయకులు సంగెం శ్రీనాథ్, గంగల శేఖర్, గొరిగె హరికృష్ణ, నేనావత్ జగదీష్, ఎస్సీ మోర్చా నాయకులు మాస్కూరి శశిధర్ తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

# గులాబీ జెండాతోనే ప్రజల జీవితలాల్లో వెలుగులు

**-దేశ రాజకీయాల్లో తిరుగులేని శక్తిగా బిఆర్ఎస్ పార్టీ**
**-రైతులకు గౌరవం తెచిన ఘనత సీఎం కెసిఆర్‌దే**
**-ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే, జిల్లా వైస్ చెర్మన్**

**మాడ్గుల, ఏప్రిల్07, ప్రభాతవార్త:-**
గులాబీ జెండాతోనే తెలంగాణ ప్రజల జీవితలలో వెలుగులు నిండాయని కల్వకుర్తి శాసన సభ్యులు గుర్క జైపాల్‌యాదవ్, నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ అన్నారు. మాడ్గుల మండల కేంద్రంలోని వాసవి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణరాష్ట్రంపై బిజెపి కేంద్ర ప్రభుత్వం కక్ష సాందింపు చర్యలకు పాల్పడుతుందని సియం కెసిఆర్ అంటే బిజెపి ప్రభుత్వనికి భయం పట్టుకుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పలు ప్రాజెక్ట్ ద్వార రైతులకు సాగునీరు, 24 గంటన విద్యుత్, రైతుబంద్, రైతుభీమా వంటి సంక్షేమ పథకాలు రైతులకు అదించిన ఘనత కేసిఆర్‌దే అన్నారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరత ద్వార త్రాగు నీరు అందించి మహిళ మన్ననలు పొందారన్నారు. తోందరలోనే గోల్ల, కుర్మలకు రెండో విడుత గోరేల పంపిణీ జరుగుతుందని అన్నారు. రానున్న రోజులలో దేశంలో బిఆర్ఎస్ పార్టీ తిరుగు లేని శక్తిగా ఉంటుందని, కేసిఆర్ దేశ ప్రదాన మంత్రి కావడం కాయమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

గోళీ శ్రీనివాస్‌రెడ్డి, కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్‌గౌడ్, మండల అధ్యక్షులు, కలకొండ ఎంపిటీసీ సభ్యులు ఎమిరెడ్డి జైపాల్‌రెడ్డి, వైస్ఎంపిపీ శంకర్ నాయక్, సర్పంచ్‌లు జంగయ్య, రమేష్‌రెడ్డి, యాదిరెడ్డి, పార్వతమ్మ, పద్మ, రూప, సింగిల్‌విండో డైరెక్టర్ కల్లు రాజవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపిపీ జైపాల్‌నాయక్, రైతు సమన్వయ కమిటీ నాయకులు కృష్ణరెడ్డి, రవితేజ, విజయ్ నాయక్, పవన్ కుమార్‌రెడ్డి, యాదిరెడ్డి, జంగయ్య, జమీల్, పద్మ, పోల్లేయాదయ్య, చెన్నయ్య, చంద్రయ్య, కొరుకొరు తిర్పతయ్య, రాంరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, మన్న విష్ణునేత, పబ్బు శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గోన్నారు.

# ప్రేమకు, క్షమాగుణానికి ప్రతీకగా యేసుక్రీస్తు

**-మండలంలోని మోథోడిస్ట్ చర్చీల్లో గుడ్‌ఫ్రైడే, ప్రార్థనలు -40 రోజుల ఉపవాలసాలు పూర్తి చేసుకున్న క్రైస్తవ సోదరులు**



మండలంలోని సురంగల్ మోథోడిస్ట్‌చర్చీలో గుడ్‌ఫ్రైడే ఆదాధన బోధనచేస్తున్న పాస్టర్ లక్ష్మీకాంత్,



ఎన్కేపల్లి మొథోడిస్ట్ చర్చీల్లో గుడ్‌ఫ్రైడే ప్రార్థనలు

**మొయినాబాద్, ఏప్రీల్ 07, ప్రభాతవార్త :**
ప్రేమకు, క్షమాగుణానికి ప్రతీకగా ఈ ప్రపంచంలో యేసు క్రీస్తు నిలిచారు, ఫిబ్రవరి 22, బుదవారం నుండి శుక్రవారం 7వ తేదివరకు ప్రపంచమంతా క్రైస్తవ సోధరులు 40 రోజులపాటు ఉపవాస ప్రార్దనలు నిర్వహించి, గుడ్‌ఫ్రైడే రోజున ఉపవాస ప్రార్దనలు ముగిస్తారు, మొయినాబాద్ మండలంలోని సురంగల్, ఎన్కేపల్లి గ్రామాల్లో మండలంలోని మోథోడిస్ట్ చర్చీల్లో గుడ్‌ఫ్రైడే రోజున ప్రతి గ్రామంలో భక్తిశ్రద్దలతో క్రైస్తవ సోదరులు ప్రార్దనలు నిర్వహించారు, పాసర్లు వాక్యబోధనలు చేస్తు యేసు క్రీస్తు, లోక రక్షుడని, ఆయన మానవాళి పాప పరిహారార్థం సిలువలో మరణించి తిరిగి మూడోవ దినము లేచాడన్నారు, ఈ లోక రక్షకుడు యేసుక్రీస్తు మావవాళి తపిదములు క్షమించి, ప్రతి ఒక్కరిని ప్రేమించి ఈ లోకములో 33 సంవత్సరాలు సువార్త ప్రకటించారన్నారు, యేసుక్రీస్తు సిలువ త్యాగం ఎవరు చేయలేరని యేసుక్రీస్తును సిలువ వేసేటప్పుడు ఆయన పలికిన ఏడు మాటలను ప్రత్యేకంగా గుడ్‌ఫ్రైడే రోజు గుర్తు చేసుకుంటామని తెలిపారు, యేసుక్రీస్తు మానవాళి కోసం తన పరిశుద్ధ రక్తమును సిలువలో కార్చీ, మనకు పరలోక మార్గము ఏర్పాటుచుశారని, ఆయనను నమ్మి విశ్వసించి, ఆయన చెప్పిన మార్గములో నడువాలన్నారు, ప్రత్యేకంగా గుడ్‌ఫ్రైడే రోజు క్రీస్తు సిలువ పై చివరిగా పలికిన ఏడు మాటల గుర్చి ప్రత్యేంగా మాట్లాడుతామని, వాటిలో ఎంతో మేలైన మానవ జీవిత అర్థం ఉందన్నారు, అవి మొదటి మాటగా తండ్రి వీరు ఏమిచేయుచున్నారో వీరు ఎరుగరు గనుక వీరిని క్షమించమని, నేడు నీవు నాతో కూడ పరదేశిలో ఉందువని ఒక దొంగకు క్రీస్తు చెప్పిన మాట, తల్లీ ఇదిగో ని కుమారుడు, ఇదిగో నితల్లి అని తన శిశుడికి తనతల్లిని అప్పగించడం, ఏలీ, ఏలీ లామా సభక్తమి అని బిగ్గరగా కేకవేసిన మాట అర్థం నాదేవా, నాదేవా నా చేయి ఎలావిడిచితివని, నేను దప్పిగోనుచున్నాను అనెను, సమాస్తమాయేను, తండ్రిని చేతికి నా ఆత్మను అప్పగించుచున్నాను అనే ఈ మాటలను గుర్చి ప్రత్యేకంగా వాక్యబోధనలు ఉంటాయన్నారు, యేసుక్రీస్తు చెప్పిన సత్యాలు తన తోటి వారిని తనమాదిరిగా ప్రేమించాలని, తన వద్ద ఉన్న దాంట్లో సగభాగం లేనివారికి ఇవ్వాలని, అబద్దము, గోంగతనము, వ్యభిచారము, జారత్వము లేకుండా ప్రతి ఒక్కరితో ప్రేమపూర్వకంగా ఈ లోకానికి ప్రేమ పంచాలని పాస్టర్లు బోధనలు చేశారు, ప్రతి ఒక్కరు క్రీస్తు మార్గంలో నడువాలని, క్రీస్తు సువార్తను ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన బాధ్యత మనందరి పై ఉందన్నారు.

# ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్యే మంచిరెడ్డి

**యాచారం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**
మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ బొగ్గులగుట్ట సీతారామచంద్రస్వామి జాతర రథోత్సవ కార్యక్రమం సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి శుక్రవారం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయానికి తూర్పు పక్కన ఉన్న నూతన రోడ్డు నిర్మాణం కోసం రూ. 10 లక్షలు నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. శ్రీశ్రీశ్రీ బొగ్గులగుట్ట సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్దికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల గ్రామస్తులు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కర్నాటి రమేష్‌గౌడ్, పాశ్చ భాష, పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, యాదయ్య, శంకర్‌నాయక్, తలారి మల్లేష్, దేవదాయ చైర్మన్ గండికోట యాదయ్య, మాజీ సర్పంచ్ రాజునాయక్, ఉపసర్పంచ్ మూడేడ్ల గోవర్ధన్‌రెడ్డి, ఒరుగంటి యాదయ్య, పాలకూర లక్ష్మీపతి, జిల్లా శోభరాములు, శంకర్‌గౌడ్, కాసాని రవిగౌడ్, పొనగంటి మోహన్, కాసాని సత్యనారాయణ, కుమార్ రాజు, సుధాకర్, మహేష్, కమలాకర్, నల్లవెల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

### పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న సీఎం సహాయనిధి



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**కడ్తాల్, ఏప్రిల్ 07 ప్రభాతవార్త :**
అనారోగ్య రిత్యా మెరుగైన వైద్యం పొందలేని వారికి సీఎం సహాయనిధి ఆర్థిక భరోసా కల్పిస్తుందని స్థానిక సంస్థల మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కడ్తాల్ పట్టణానికి చెందిన కె. పద్మకు మంజూరైన రూ.30 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆపన్న హస్తంలా నిలిచిందన్నారు. వైద్యం పొంది ఆర్థిక ఇబ్బందులు కలగకుండా పేదవారికి సీఎం సహాయనిధి ఎంతో మేలు చేస్తుందని వారన్నారు.

# భక్తి శ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే వేడుకలు

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలంలో శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణం, గ్రామాల్లోని చర్చీల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థణలు చేశారు. ఘట్‌కేసర్, బాలాజీనగర్, గాంధీనగర్, కొండాపూర్, ఎన్ఎఫ్‌సీనగర్, లింగాపూర్, చౌదరిగూడ, ఎదులాబాద్, మర్రిపల్లిగూడ, సాదత్‌ఆలీగూడ, జోడిమెట్ల తదితర చోట్ల గుడ్‌ఫ్రైడే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఏసుక్రీస్తును శిలువ వేసిన సమయంలో పలికిన 3 మాటలను మతపెద్దలు వివరించారు. ఘట్‌కేసర్‌లోని గాస్పల్‌లోకల్ చర్చీలో మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గ ంటల వరకు ప్రత్యేక సిలువపై పడుకున్న ఏసు ఏడు మాటల ఏడుగురు మతపెద్దలు వివరించారు. చర్చీ ఆవరణలో రహదారిపైన మజ్జిగను ప్రజలకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో రెవరెండ్ మధుబాబు ఫాస్టర్, ఎస్.దేవదానం, బిఎం.కృపానిధి, ఈ.జోసప్, పి.దివియా, టి.ఎలిష, జి.జోసప్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కోఆప్షన్ సభ్యురాలు బొట్టు అరుణ కృపానిధి, కౌన్సిలర్లు క్రైస్తవులను కలిసి గుడ్‌ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు. ఎన్ఎఫ్‌సీనగర్‌లో మాజీ సర్పంచులు కనపాల పెర్సీబాయి, కె.రాజేశ్, పోతబత్తిని స్టీవెన్‌లు చర్చీలో ప్రార్దణలు చేశారు.

**..చౌదరిగూడలో..**
ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ పంచాయతీ పరిధిలోని చర్చి కాలనీ, ఓయూకాలనీ, వెంకటా ద్రిటౌన్‌షిప్ తదితర కాలనీల్లోని బాపిస్ట్, ఈసీఐ, హెబ్రో స్ తదితర చర్చీల్లో గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్దణలు చేశారు. చర్చీల్లో పాస్టర్లు బైబిల్ పఠించి ఏసుక్రీస్తు భోధనలను వినిపించారు. ఈకార్యక్రమంలో వార్డుసభ్యులు మంద స్వామిదాస్, డేనియల్ చిన్న స్వామిదాస్, ప్రమోద్, ప్రవీణ్, జాషువా, పాస్టర్ జాన్, తీటల ప్రమోద్‌కుమార్, ప్రసాద్, జాస్మిన్ ఫ్లోరా తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్‌లోని చర్చిలో ప్రార్దణలు చేస్తున్న దృశ్యం

# నియోజకవర్గంలో బీఆర్ఎస్ అంతానికి ఆరంభం..

**- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్**
**- కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు**
**- హత్ సే హత్ జోడో యాత్రతో కథం తొక్కిన కాంగ్రెస్ నాయకులు**

**షాద్‌నగర్, ఏప్రిల్ 7, (ప్రభాతవార్త) :**
అధికార పార్టీ నియంత పాలనను ప్రజలు తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నారని, రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అంతమవుతుందని, ఆ పార్టీ అంతానికి ఆరంభం అయ్యిందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని వాచ్యా తాండ, కర్ణకుంట తాండ, మేక్యంగుట్ట తండా, గుట్ట వెంకి తాండాల నుంచి భారీ స్థాయిలో వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. హత్ సే హత్ జోడో యాత్రలో భాగంగా ఆయా గ్రామాల్లో పర్యాటించిన వీర్లపల్లి శంకర్ పార్టీ జెండాలను ఎగరవేసి గ్రామస్థుల కష్టసుఖాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గడిచిన రెండు పర్యాయాలు అధికార పార్టీ బీఆర్ఎస్ ఉట్టి మాటలు చెప్పి పబ్బం గడిపాయని, ప్రజలకు చేసింది ఏం లేదని ఆయన ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ భూస్థాపితం కాబోతుందని, అభయంతోనే నియోజకవర్గాల వారిగా నిధులు కేటాయించి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు చేపడుతున్నారని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. గిరిజనులకు సరైన న్యాయం చేసిన పార్టీ ఒక్క కాంగ్రెస్ పార్టీయే నని ఆయన మరోసారి గుర్తు చేశారు. గతంలో గిరిజనులకు పక్కా ఇండ్లు, భూములు, రిజర్వేషన్లు కల్పించడంతో కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మున్ముందు గిరిజనులకు మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకొస్తుందని ఆయన హామీ ఇచ్చారు. అంతేకాకుండా రైతులకు రుణామాఫీలు, కౌలు రైతులకు ఏడాదికి రూ.15వేలు పెట్టుబడి సాహాయం, ఉపాధి హామీ పథకంలో నమోదు చేసుకున్న రైతులకు రూ.12వేల ఆర్థిక సాయం, పండించిన పంటలకు మద్దతు ధర, గ్యాస్ సిలిండర్ 500లకు తదితర పథకాలను వెంటనే అమలు చేస్తామని ఆయన వివరించారు.



పార్టీ జెండాను ఎగరవేస్తున్న కాంగ్రెస్ నాయకులు.

### పార్టీలో చేరిన వారిలో...

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో సంజు నాయక్, రాజు నాయక్, ఎల్.రమేష్, కె.డాక్యానాయక్, తార్య నాయక్, శ్రీను నాయక్‌ల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వార్డు సభ్యుడు బుజ్జి కిషన్‌నాయక్, రెడ్యా, రాంజీ, మోహన్, కమ్లీ, సురేందర్, రాంజీ, నార్యా, గోపాల్, రెడ్యా, రమేష్, లక్ష్మన్, రెడ్యా, రఘు, సూక్యా, దశరథ్, శ్రీను, కిషన్, రాములు, సురేందర్, బుడియా, రాణి, కుమార్, ప్రశాంత్, గబ్రు, శ్రావ్య, బుజ్జి, రఘు, తార్య, హసినీ, శాంతి, మంగ్లీ, కవిత, శారద, దాసరి, చంద్రమ్మ, అమీదా, లక్ష్మణ్, రజిత, దేవి, చంద్రీ, చందు, నారు, రుక్కు, సరిత, గోపాల్ తదితరులు పెద్ద ఎత్తున పార్టీలో చేరారు. వీరందరికి వీర్లపల్లి శంకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, ఐఎన్‌టీయూసీ రఘు, కొందుర్గు మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, చౌదరిగూడ మండల అధ్యక్షుడు రాజు, ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, కుమారస్వామి గౌడ్, జాకారం శేఖర్, రూప్‌సింగ్, తుపాకుల శేఖర్, అంజి యాదవ్, బుడ్డ నరసింహ, సుదర్శన్, గంగముని సత్తయ్య, పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంఘం శరణం గచ్ఛామి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: సర్పంచ్ హబీబుద్దీన్

**యాచారం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**
మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం నిర్వహించే సంఘం శరణం గచ్ఛామి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామ సర్పంచ్ ఎండి హబీబుద్దీన్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత చరిత్ర సంఘం శరణం గచ్ఛామి అనే నాటకం కళా ప్రదర్శనను నిర్వహిస్తున్నందున అంబేద్కర్‌వాదులంతా హాజరై ఆయన గొప ్పతనాన్ని చాటాలన్నారు.

## ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం



**ధారూర్ ఏప్రిల్7, ప్రభాతవార్త :**
ధారూర్ మండలంలోని గట్టెపల్లి చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్ఐ సంతోష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సతోష్ కుమార్ మాట్లాడుతూ...ఎండాకాలం ప్రజల దహర్తి తీర్చడం కొరకు ఏర్పాటు చేశారని ,చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంచినీరు వృధాగా పోకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ మురళీ, గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

### మండల నూతన మహనీయుల ఉత్సవాల కమిటి ఎన్నిక



**మొయినాబాద్, ఏప్రీల్ 7, ప్రభాతవార్త :**
మొయినాబాద్ మండల మహనీయుల ఉత్సవాల నూతన కమిటిని శుక్రవారం ఏర్పాటుచేశారు, చైర్మెన్‌గా బేగరి రాజు, వైస్ చైర్మెన్‌లుగా కుమ్మరి, రామచెందర్, చెట్టుకింద కిరణ్, ఏకగ్రీవంగా తీర్మాణించారు, ఈ సందర్బంగా ఉత్సవాల కమిటి చెర్మెన్ బేగరి రాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మొయినాబాద్ మండలంలో ప్రతి సంవత్సరం ఏప్రీల్ మాసంలో మహనీయుల ఉత్సవాలు నిర్వహిస్తామని, ప్రతి సంవత్సరం ఉత్సవాల కమిటి మీటింగ్‌ను ఏర్పాటుచేసి ఉత్సవాల ఘణంగా నిర్వహించే విధంగా చర్చలు నిర్వహిస్తామని, చివరిగా కమిటి ఆమోదం మేరకు నిర్ణయాలు ఉంటాయని అన్నారు, ఈ సంవత్సరం మహనీయలు, మహత్మజ్యోతి రావు పూలే, సావిత్రి బాయి పూలే, బాబూ జగ్జీవన్ రామ్, సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్, పేరియార్ రామస్వామి, చత్రపతి శివాజి, ల పేరిట బహుజనులంతా కలిసి ఈ మహనీయుల ఉత్సవాలను ప్రతి ఏటా పెద్ద ఎత్తున నిర్వహిస్తామని, అన్నారు, మండలంలోని ప్రతి బహుజనుడు మహనీయుల ఉత్సవాల కమిటీకి మద్దతుగా నిలిచి ఉత్సవాలను విజయవంతం చేయాలని అన్నారు, నూతన ఉత్సవాల కమిటి, ప్రధానకార్యదర్శి మాల స్వామి, కోశాధికారి పన్నగారి యాదగిరి, సహాయ కార్యదర్శి దప్పు ప్రశాంత్, ప్రచార కార్యదర్శి చాకలి శ్రీనివాస్, సలహాదారులు రాజేష్ గౌడ్, వినోద్ కుమార్, సహాయ కార్యదర్శి షేక్ వాజిత్ ఎర్ర యాదయ్య, పోతుల రాజు, కార్యవర్గ సభ్యులు బంటు శివ, కమ్మదల నర్సింహులు, ప్రమోద్ నవీన్, లతో నూతన కమిటిని ఏర్పాటు చేశారు.

### ఇండియా ప్రజాబంధు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా మధు

**మొయినాబాద్, ఏప్రీల్ 7, ప్రభాతవార్త :**
ఇండియా ప్రజాబందు పార్టీ (ఐపిబిపి) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా పాలమాకుల మధు నియమితులయ్యారు. ఈ సందర్బంగా ఇండియా ప్రజాబంధు పార్టీ జాతీయ అధ్యక్షుడు దేశభక్త డాక్టర్ అద్దంకి రంజిత్ ఒఫిర్ తన 64వ జన్మదిన సందర్భంగా పార్టీ 5వ వార్షికోత్సవ వేడుకల్లో ప్రకటించి, నియామకపత్రం అంజేశారు, తనపై నమ్మకంతో నియమించిన రాష్ట్ర ఐపిబిపి అధ్యక్షపదవికి శతవిధాలుగా సత్యం కోసం పాటుపడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పాలమాకుల మధు తెలిపారు, ఈ కార్యక్రమంలో జీతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మద్దోల అరుణ్ కుమార్, జాతీయ ఉపాధ్యాక్షుడు అందుకూరి విజయ్, భాస్కర్, జాతీయ మహిళ అధ్యక్షురాలు షిబా, కార్యదర్శి సంధ్య, జాతీయ కోశాధికారి తోట నర్సింహులు, జాతీయ సంయుక్త కార్యదర్శి యాదాల అబ్బులు, జాతీయ డిసిప్లెనరి కమిటి చైర్మెన్ నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, పలు రాష్ట్రాల ,అధ్యక్షులు, పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.

## యువత ఆటల్లో రాణిస్తే భవిష్యత్తు ఉంటుంది

### -మాజీ సర్పంచ్ పెంటయ్య



మూడూరు మండలం తిర్మలాపూర్‌లో క్రికెట్ క్రీడాకారులకు జెర్సీలను అందజేస్తున్న మాజీ సర్పంచ్ పెంటయ్య తదితరులు

**పూడూరు. ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** యువత ఆటలలో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని మాజీ సర్పంచ్ పెంటయ్య పేర్కొన్నారు. పూడూరు మండలం పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన అనంతరం సొంత ఆర్థికసహాయంతో ఏర్పాటు చేసిన జెర్సీలను క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలనుండే యువత మట్టిలో మాణిక్యాల్లా ఆటల్లో రాణించి దేశానికి ప్రాతినిద్యం వహించిన క్రీడాకారులు ఎందరో ఉన్నారని గుర్తుచేశారు. ఆటల పోటీలలో ఓటమీ, గెలుపు సహజమని, ఓడినవారు నిరాశకు గురికాకూడదని, నేటి ఓటమి రేపటి గెలుపుకు నాందిగా భావించాలని వివరించారు. ఆటల్లో చురుకుగా పాల్గొనేవారికి శారీరక దారూఢ్యంతోపాటు మానసికోల్లాంగా ఉండే అవకాశం ఉందని వివరించారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. యువత చదువుతోపాటు ఆటలకు కొంత సమయాన్ని కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు అశోక్, పండు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యావలంటీర్లకు వేతనాల పంపిణీ



అవుశాపూర్‌లో ప్రభుత్వ పాఠశాల విద్యా వాలంటీర్లకు వేతనాలు అందజేస్తున్న సర్పంచ్ ఏనుగు కావేరి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** మండలంలోని అవుశాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యావాలంటీర్లకు 83 వేల రూపాయల వేతనం చెల్లించినట్లు గ్రామ సర్పంచ్ ఏనుగు కావేరి శుక్రవారం తెలిపారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యా వాలంటీర్లుగా పనిచేస్తున్న మహేశ్వరి, అరుణ, మమత, దివ్యాలకు మొత్తం 83 వేల రూపాయలు చెల్లించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి, ఉపాధ్యాయురాలు శైలజ, బీజేపీ నాయకులు ఏనుగు మశ్చేందర్ రెడ్డి, వార్డు సభ్యులు మల్లేశ్, జి. రాజశేఖర్ రెడ్డి, పి. సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ వీధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం



డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

**శంషాబాద్ ఏప్రిల్7,ప్రభాతవార్త :** శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని 21వ.వార్డు బ్రాహ్మణ వీధిలో ఐదు లక్షల రూపాయలతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మా మహేందర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. స్థానిక కౌన్సిలర్ ఇప్పు నూతల అజయ్ ,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ ,మున్సిపల్ కమిషనర్ భోగేశ్వరులతో కలిసి పనులు ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడుతూ...అన్ని వీధుల్లో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తానని అన్నారు. సమస్యలు ఉంటే స్థానిక కౌన్సిలర్ దృష్టికి తేవాలని సాధ్యమైనంత వెంటనే వాటిని పరిష్కరించడానికి ప్రయత్నిస్తానని సుష్మామహేందర్ రెడ్డి పేర్కొన్నారు. అంచలంచెలుగా అన్ని సమస్యలను పరిష్కరించడానికి మున్సిపాలిటీ సిద్ధంగా ఉన్నదని అన్నారు. సందర్బంగా బస్తీలో ఉన్న పలు సమస్యలను కౌన్సిలర్ అజయ్ అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ నరేష్, స్థానిక నాయకులు రాములు నందు, యూసుఫ్, ఆంజనేయులు, నారాయణ నయీమ్ సిద్దులు, శ్రీధర్, కిషోర్, నరసింహ, పాండు, హబీబ్, శ్రీనివాస్, మున్నా, సాయి, జ్యోతి, భిక్షపతి, భాస్కర్ సిద్దు, మహేందర్, అమర్ నాథ్, వాహబ్, తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి విగ్రహం వద్ద అన్నదానం



**శంషాబాద్ ఏప్రిల్7,ప్రభాతవార్త :** శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద బిజెపి రాష్ట్ర నాయకుడు బుక్క వేణుగోపాల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడికి వచ్చే భక్తులు సౌకర్యార్థం పల్లె పల్లెకు ఓబిసి సెల్ ఇంటింటికి బిజెపి అనే నినాదంతో బిజెపి చేపట్టిన కార్యక్రమానికి విచ్చేస్తున్న కార్యకర్తల కోసం భోజన ఏర్పాట్లను చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి చేవెళ్ల నియోజకవర్గం నాయకుడు వీటి విజయ్ కుమార్, బండ్లగూడ కార్పొరేటర్ భూపాల్ గౌడ్, నర్కుడ సర్పంచ్ సునిగంటి సిద్దులు, జూకల్ ఎంపిటిసి బుక్క ప్రవీణ్, మల్కారం సింగిల్ విండో డైరెక్టర్ బుక్క కృష్ణ, మాజీ సర్పంచ్ శేఖర్ గౌడ్, జిల్లా ఓబిసి సెల్ కార్యదర్శి నాన్నవాళ్ల కుమారి యాదవ్, మండే కుమార్ యాదవ్, కొమురయ్య, మల్లారెడ్డి, సుధాకర్, కొప్పుల ప్రశాంత్ కుమార్, కనకమామిడి కిట్టు, పాండు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### కడుపు నొప్పి బాధ భరించక వ్యక్తి ఆత్మహత్య

**పెద్దేముల్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** కడుపునొప్పి బాధ భరించక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. పెద్దేముల్ ఎస్ఐ అన్వేష్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దేముల్ మండలం బండపల్లి గ్రామానికి చెందిన నాగసారం నర్సిములు (48) గత ఐదు సంవత్సరాలుగా కడుపునొప్పితో భాధపడుతున్నాడు. ఈ క్రమంలో గురువారం విపరీతమైన కడుపునొప్పి రావడంతో భాధ భరించక తన స్వంత పొలము వద్ద పురుగుల మందు సేవించాడు. గమనించిన కుటుంబ సభ్యులు తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతు నర్సిములు మృతిచెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. మృతుడి కుమారుడు నాగసారం ప్రసాద్ పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

# అంగరంగ వైభవంగా బాకారం శ్రీ ఆంజనేయ స్వామి జాతర ఉత్సవాలు

### -భక్త జన సంద్రంతో స్వామివారి పెరుగు బసంతం
### -అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన ఎంపిపి టి.బాలేశ్వర్‌గుప్తా

**యాలాల ఏప్రిల్ 7,ప్రభాతవార్త :** యాలాల మండల కేంద్రం, హాజీపూర్ గ్రామ శివారులో వెలసిన బాకారం శ్రీ ఆంజనేయ స్వామి ఉత్సవాలు రెండవ రోజుఅంగరంగ వైభవంగా జరిగాయి. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గురువారం ఆలయంలో స్వామివారి రథోత్సవ కార్యక్రమ ఉత్సవాలు అత్యంత కన్నుల పండువగా నిర్వహించగా శుక్రవారం ఉత్సవాల్లో భాగంగా స్వామి వారి పెరుగు బసంతం, జాతర కార్యక్రమాన్ని నిర్వహించారు. పెరుగు బసంతంలో భక్తజనసంద్రం మధ్య అత్యంత ఉత్సాహ, భక్తి శ్రద్దలతో ఉట్టి కొట్టి జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి యాలాల మండలలంలోని వివిధ గ్రామాల భక్తులే కాకుండా తాండూరు, కోడంగల్, పరిగి తదితర ప్రాంతాల నుంచి భక్తులు భారిగా తరలి వచ్చారు. శుక్రవారం భక్తుల కోలాహలం మధ్య స్వామి వారి జాతర, పెరుగు బసంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యాలాల ఎంపిపి తాళ్లపల్లి బాలేశ్వర్ గుప్తా హాజరయ్యారు. ప్రతి ఏటా స్వామి వారి జాతరలో ఎంపిపి బాలేశ్వర్‌గుప్తా అన్న దాన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సారి కూడా ఎంపిపి ఆద్వర్యంలో జాతరలో అన్న ధాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉత్సవాల్లో యాలాల మండలానికి చెందిన వివిధ పార్టీల నాయకులతో పాటు హాజీపూర్ గ్రామ సర్పంచు శ్రీనివాస్, ఆలయ పూజారీ దివాకర్‌పూజారీ, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

**ఆలయంతో ప్రత్యేక పూజలు...ఎంపిపికి సన్మానం**

శ్రీ ఆంజనేయ స్వామి జాతర ఉత్సవాలు శుక్రవారం కన్నుల పండువగా జరిగాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా స్వామివారి సన్నిధిలో పెరుగు బసంతం కార్యక్రమం



జాతరలో అన్నదానం కార్యక్రమం చేస్తున్న ఎంపిపి తదితరులు

అత్యంత వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమానికి యాలాల ఎంపిపి కుటుంబ సమేతంగా హాజరయ్యారు. ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా జాతరలో అన్నధాన కార్యక్రమం నిర్వహిస్తున్న ఎంపిపి బాలేశ్వర్‌గుప్తాను హాజీపూర్ గ్రామ సర్పంచు శ్రీనివాస్, నాయకులు రాజేందర్ తదితరులు ఘనంగా సన్మానించారు. ఆలయ అభివృద్దిలో కృషి చేస్తున్న గ్రామానికి చెందిన నారాయణగుప్తాను కూడా సర్పంచు సన్మానించారు. ఈ సందర్బంగ ఎంపిపి మాట్లాడుతూ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటించే వరకు దీక్ష కొనసాగిస్తాం



రిలే నిరహర దీక్షలో పాల్గొన్న మండల సాధన సమితి సభ్యులు

### -మండల సాధన సమితి సభ్యులు శంకర్, అంజయ్య,గేమ్యానాయక్

**పెద్దేముల్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటించేవరకు దీక్ష కొనసాగిస్తామని మండల సాధన సమితి ఉపాధ్యాక్షులు, యంపిటిసి శంకర్, ప్రధానకార్యదర్శి, పిఏసిఎస్ వైస్ చైర్మెన్ అంజయ్య, ఓంలానాయక్‌తాండా మాజీ సర్పంచ్ గేమ్యానాయక్ స్పష్టంచేశారు. తట్టెపల్లిని మండల కేంద్రంగా చేయాలంటు శుక్రవారం తట్టెపల్లి ప్రధాన చౌరాస్తాలో రిలే నిరహర దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తట్టెపల్లి ప్రాంతం కర్ణాటక సరిహద్దులో ఉండటమే కాకుండా చాల వెనుకబడిన ప్రాంతమని అన్నారు. ఆర్థికంగా స్థోమత ఉన్న నాయకులు ఈ ప్రాంతంలో లేరని, అందుకు తట్టెపల్లిని మండల కేంద్రంగా చేయవలసిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. తట్టెపల్లి పరిసరా గ్రామాలలో గిరిజనులు అత్యధికంగా ఉన్నారని, ఈ ప్రాంత అభివృద్ధికి ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అత్యధిక నిధులు మంజూరు చేయడం అభినందనీయమని అన్నారు. తట్టెపల్లిని మండల కేంద్రంగా చేసేందుకు ఎమ్మెల్యే కృషిచేయాలని, అందుకు రోహితన్న పేరు స్థిరస్థాయిగా నిలిచిపోవడం ఖాయమని అన్నారు. తట్టెపల్లిని మండల కేంద్రంగా చేస్తే ఎమ్మెల్యే రోహితన్న వెంబడే ఈ ప్రాంత ప్రజలు ఉంటారని హమి ఇచ్చారు. ప్రజల ఒత్తిడి మేరకు రిలే నిరహర దీక్ష చేపట్టామని, తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటించేవరకు తమ పోరాటం కొనసాగిస్తామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో మండల సాధన సమితి సభ్యులు మాజీ డైరెక్టర్ ప్రభు కుమార్, కే.గోపాల్, రాజ్‌కుమార్, మాజీ సర్పంచ్ వెంకటేశం, కె.పండరి, గఫార్, జైపాల్, రాజు, రవి, రూప్‌సింగ్, డీలర్ అంజయ్య, కోటపల్లి మార్కెట్ కమిటి డైరెక్టర్ అంజప్ప తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు వరంలా కోచింగ్ సెంటర్



కోచింగ్ సెంటర్‌లో నిరుద్యోగులనుద్దేశించి మాట్లాడుతున్న సిఐ జాల ఉపేందర్( పాత చిత్రం)

### -సత్పలితాలిచ్చిన ఉచిత శిక్షణ
### -70మంది తుది పరీక్షకు అర్హత
### -సిఐని అభినందించిన పలువురు

**ఆమనగల్లు, ఏప్రిల్07, ప్రభాతవార్త:** పోటీ పరీక్షలలో నిరుద్యోగులను రాటుదేల్చేందుకు ఆమనగల్లు పట్టణంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కోచింగ్ సెంటర్ మంచి ఫలితాలను సాధించింది. పోలీస్ ఉద్యోగాలకు కోచింగ్ తీసుకున్న దాదాపు 70 మంది నిరుద్యోగులు ఎస్సై, కానిస్టేబుల్ ప్రాథమిక పరీక్షలలో ఉత్తిర్ణత సాధించినట్లు సిఐ జాల ఉపేందర్ తెలిపారు. గత సంవత్సరం పోలీస్‌శాఖలో ప్రభుత్వ నోటిఫికేషన్ల ప్రకటన విడుదల చేసే సమయంలో నిరుద్యోగులకు బాసటగా నిలవాలని సిఐ జాల ఉపేందర్ తలచి విషయాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ దృష్టికి తీసుకుపోయారు. దీంతో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అందుకు సానుకూలంగా స్పందించి శిక్షణకు కావలసిన ఏర్పాట్లకు సహకరించారు. దీంతో వీరి ఆధ్వర్యంలో పట్టణంలోని కళ్యాణి గార్డెన్స్‌లో పోలీస్ ఉద్యోగార్థులకు ఉచితంగా శిక్షణను ప్రారంభించారు. శిక్షణలో భాగంగా నిరుద్యోగులకు ఉచిత మెటీరియల్స్, భోజన సౌకర్యం కల్పించి ప్రత్యేక అనుభవం కల్గిన ప్రొఫెసర్‌లతో తరగతులు నిర్వహించి వారికి శిక్షణ ఇచ్చారు. వివిధ ప్రాంతాలను నుండి విచ్చేసిన ఎంతో మంది యువత శిక్షణలో పాల్గొన్నారు. కాగా శిక్షణను సద్వినియోగం చేసుకుంటూ అందివచ్చిన అవకాశాన్ని నిరుద్యోగ యువత అందిపుచ్చుకుని తమ ఆశయానికి మరింత పదును పెట్టారు. నెలల పాటు ఇచ్చిన ఉచిత శిక్షణలో నిరుద్యోగ యువత పట్టు సాధించి పోటీ పరీక్షలకు సన్నదమై ఉత్తమ ఫలితాలు సాధించారు. ఎస్సై, కానిస్టేబుల్‌ల ఫలితాలలో శిక్షణ పొందిన 70మంది యువత అర్హత సాధించారు. అర్హత పొందిన వీరికి ఏప్రిల్ 8, 9 తేదీ ఎస్సై, 21న కానిస్టేబుళ్ళ ఉద్యోగాలకు జరిగే తుది రాత పరీక్షలలో పాల్గొనున్నారు. దీనిలో విజయం సాధిస్తే వారి కల నెరవేరినట్లుగా సిఐ జాల ఉపేందర్ ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఇచ్చిన శిక్షణలో మంచి ఫలితాలు రావడం సంతోషంగా ఉందని సిఐ ఆనందం వ్యక్తం చేశారు. పోలీస్‌శాఖ ఇచ్చిన ఉచిత శిక్షణలో 70మంది యువత అర్హత సాధించడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సిఐ జాల ఉపేందర్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

# చిన్నారులకు స్ఫూర్తిదాయకం కరాటే మయూరి : మంత్రి సబితారెడ్డి

**కందుకూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** కృషి పట్టుదల ఉంటే సాధించలేనిదంటు ఉండదని కరాటే గర్ల్స్ ఒవరాల్ గ్రాండ్ ఏషియన్ చాంపియన్ గోల్డ్ మెడల్ విజేత కె మయూరి నిదర్శనమని రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు పి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. గోవా లో జరిగిన థర్డ్ ఏషియన్ ఇంటర్నేషనల్ కరాటే చాంపియన్ షిప్ గోల్డ్ మెడల్ విజేతగా నిలిచిన రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం అకులమైలారం గ్రామానికి చెందిన కె శ్రీనివాస్ కూతురు కె మయూరి శుక్రవారం స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు పి సబితా ఇంద్రారెడ్డిని కలిశారు ఈ సందర్భంగా కరాటే చాంపియన్ మయూరిని అబినందించి ఆశీర్వదించారు. మారుమూల ప్రాంతంనుండి మంట్టిలోమానిఖ్యంగా ఎదిగిన మయూరి బంగారు పథకాన్ని సాదించడం అబినందనీయమని చిన్నారులకు విద్యతోపాటు క్రీడలలోను ప్రోత్సహించాలన్నారు. క్రీడాబివృద్దికి ముఖ్య మంత్రి కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తు ప్రోత్సాహిస్తుం దన్నారు. మయూరి విజయం తోటి బాలికలకు స్పూర్తిదాయకమన్నారు. మయూరి మరెన్నో విజయాలను సాధించి కన్నవారికి రాష్ట్రానికి దేశానికి మంచిపేరు సాదించి పెట్టాని అశాబావం వ్యక్తం చేశారు. మయూరి కరాటే చాంపియన్ గా నిలవడంలో కరాటే మాస్టర్ అబి ని ప్రత్యేకంగా అబినందించారు. చిన్నారుల అబీష్టాలను గుర్తించి వారికి నచ్చిన రంగాలలో ప్రోత్సహించాలని కుటుంబంలో బాలురతోపాటు బాలికలను ప్రోత్సహించాలని సూచించారు. ఈకార్యక్రంలో స్తానిక సర్పంచ్ జి కళమ్మరాజు, పిఎసిఎస్ చేర్మెన్ డి చంద్రశేఖర్, మండల అర్‌బిఎస్ కన్వీనర్ బిఆర్‌క్రిష్ణారాంభూపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ డి నందీశ్వర్, సదానంద్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



మంత్రి సబితారెడ్డిని కలిసిన ఏషియన్ చాంపియన్ షిప్‌లో గోల్డ్ మెడల్ సాధించిన మయూరి

## కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యం

### -ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

**కొడంగల్,ఏప్రిల్ 7ప్రభాతవార్త** కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తు ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కొడంగల్ మండల పరిధిలోని నీటూర్ స్టేజీ నుంచి అంగడిరైచూఊర్ గ్రామం వరకు రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న రోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంబించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు కొడంగల్ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణా రాష్ట్ర సారధి ముఖ్యమంత్రి కేసీఆర్ అద్వర్యంలో మన కొడంగల్ నియోజకవర్గం ఎంతగానో అభివృద్ధి పథంలో దూసుకువెళ్తున్నదని అన్నారు. మునుపెన్నడూ లేనంతగా కేవలం నాలుగు సంవత్సరాల్లోనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సాధించుకున్న ఘనత మనదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఓ పక్క అభివృద్ధి మరోపక్క సంక్షేమ పథకాలను అందిస్తు ప్రజలకు అండగా ఉంటున్నట్లు తెలిపారు. అనంతరం రోడ్డు పనులను ప్రారంబించారు. కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, పీఏసీఎస్ అద్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చెర్మెన్ భీములు, మున్సిప్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్ తదితరులున్నారు.



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

## చిట్లపల్లి దర్గాను దర్శించుకున్న తిరుపతిరెడ్డి



దర్గాలో ప్రార్థనలు నిర్వహిస్తున్న తిరుపతిరెడ్డి తదితరులు

**కొడంగల్ రూరల్, ఏప్రిల్ 7 (ప్రభాతవార్త) :** మండల పరిధిలోని చిట్లపల్లిలో అబ్దుల్ షా సాహెబ్ దర్గాను కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎ.తిరుపతిరెడ్డి దర్శించుకున్నారు. శుక్రవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి దర్గాలో చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను దర్గా కమిటీ నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### దైవచింతనతోనే మనస్సుకు ప్రశాంతత

**శంకర్‌పల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** దైవచింతనతోనే మనస్సుకు ప్రశాంతత ఉంటుందని కేరళ ఐజీ లక్ష్మణ్‌నాయక్ తెలిపారు. శుక్రవారం శంకర్‌పల్లి మండలం చందిప్పా గ్రామంలోని మహిమాన్వితమైన ఆకుపచ్చ మరకత శివలింగానికి అభిషేకాలు చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ.... మరకత లింగాన్ని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమన్నారు. ఈకార్యక్రమంలో మహారాజ్‌పేట్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ తొండ రవి, శ్రీనివాస్, అన్నపూర్ణ, ఆలయ చైర్మెన్ సదానందం, రామాంతాపూర్ మాజీ సర్పంచ్ నర్సింలు, పూజారి సాయి ఉన్నారు.



శివలింగానికి పూజలు చేస్తున్న ఐజీ లక్ష్మణ్ నాయక్

## తిరుపతిరెడ్డికి దివ్య ఖురాన్ బహూకరణ



తిరుపతిరెడ్డికి దివ్య ఖురాన్‌ను అందిస్తున్న మసీదు కమిటీ సభ్యులు

**కొడంగల్,ఏప్రిల్ 7ప్రభాతవార్త** కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డికి శుక్రవారం పట్టణంలోని మక్కా మసీదు కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శుక్రవారం మసీదులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తిరుపతిరెడ్డిని శాలువా, పూలమాలలతో సన్మానించిన అనంతరం కమిటీల ఆధ్వర్యంలో పవిత్ర దివ్య ఖురాన్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా మసీదు కమిటీ సభ్యులు మాట్లాడుతు గత 15 సంవత్సరాలుగా పవిత్ర రంజాన్ మాసంలో ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నియోజకవర్గానికి చెందిన ప్రముఖులకు దివ్య ఖురాన్‌ను బహుకరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు మాజీ ఉపసర్పంచ్ ఎస్ఎం.గౌసన్, టీపీసీసీ సభ్యులు ఎండీ.యుసుఫ్, ముల్సాబ్, కరీం నయ్యాం, ఆసీఫ్‌ఖాన్, ఖాసీం, హస్మత్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల పరిధిలోని చిట్లపల్లి దర్గా ఉత్సవాల్లో పాల్గొన్న తిరుపతిరెడ్డి దర్గాలో ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించారు.

## మేడ్చల్ మున్సిపల్ అభ్యున్నతికి సహకారం అందించాలి

### -ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన మేడ్చల్ బిఆర్ఎస్ నేతలు



ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన మేడ్చల్ మున్సిపల్ బిఆర్ఎస్ నేతలు

**మేడ్చల్, ఏప్రిల్ 7. ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపల్ అభివృద్దికి తన వంతు సహకారం అందించాలని కోరుతూ మేడ్చల్ మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసి విన్నవించుకున్నారు. శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లిన నేతలు ఈ సందర్భంగా ఆయనకు మున్సిపల్ పరిస్థితిని వివరించారు. అందుకు స్పందించిన ఆయన నాయకుల ప్రతిపాదనను మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి నిధులు తీసుకొచ్చే విదంగా కృషి చేస్తానని హమి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్, మేడ్చల్ మాజీ సర్పంచ్ నర్సింహరెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ సత్యనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు నవీన్‌రెడ్డి, బిఆర్ఎస్ మున్సిపల్ వర్కింగ్ ప్రసిడెంట్ రామస్వామి, నాయకులు రవీందర్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం పంపిణీ

**మేడ్చల్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. సుమారు 400 మందికి పోషకాలతో కూడిన ఈ ఆహారాన్ని అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మెంబర్ తులసి. బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, కౌన్సిలర్ సరస్వతి, నాయకులు రవీందర్‌గౌడ్, కావేరి శ్రీధర్, అభిలాష్, అరుణ్, రాజు, నవనీత తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో అంబలి కేంద్రం ప్రారంభం

**బొంరాస్‌పేట్,ఏప్రిల్ 7ప్రభాతవార్త** మండల కేంద్రంలో శుక్రవారం అంబలి కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ కొవ్వూరు జయమ్మ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు వేసవి కాలంలో ప్రజలు ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు గాను అంబలి ఎంతో దోహదపడుతుందన్నారు. వేసవి కాలం ముగిసే వారకు అంబలి కేంద్రం కొనసాగుతుందన్నారు. ఇందుకుగాను గ్రామ ప్రలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు అంబలి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వీరేశలింగం నిర్వహకులు ఆనంద్, అనురాధ పాల్గొన్నారు.

## ముస్లింలకు ఇఫ్తార్ విందు



రుద్రారంలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లీం సోదరులు

**కొడంగల్,ఏప్రిల్ 7ప్రభాతవార్త** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ అనంద్‌రెడ్డి అద్వర్యంలో శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. గ్రామంలో సాయంత్రం వేళ ఉపవాస దీక్షల విరామ సమయంలో పళ్ళు, పలహారాలతో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు పవిత్ర రంజాన్ మాసంలో ముస్లీం సోదరులు కఠోర ఉపవాస దీక్షలతో అల్లాను ప్రార్ధించడంతో పాటు దాన ధర్మాలు చేస్తుంటారని అన్నారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు



కొడంగల్‌లో చర్చీల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేయిస్తున్న పాస్టర్

**కొడంగల్,ఏప్రిల్ 7ప్రభాతవార్త :** గుడ్‌ఫ్రైడే పర్వదినాన్ని పురస్కరించుకొని కొడంగల్‌తో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో క్రైస్తవులు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గుడ్‌ఫ్రైడే సందర్బంగా పట్టణంలోని వివిధ చర్చీల్లో ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. ఈ సందర్బంగా ఆయా చర్చీల్లో పాస్టర్‌లు ఏసుక్రీస్తు జీవిత విశేషాలను వివరిస్తు ప్రత్యేక ప్రార్ధనల నిర్వహించారు.

## దైవ దర్శనానికి వెళ్లి ...మహిళ మృతి

**ఆమనగల్లు, ఏప్రిల్07, ప్రభాతవార్త:** కుటుంబసభ్యులతో కలిసి దైవదర్శనానికి వెళ్ళిన ఓ మహిళ అకాల మరణం చెంది పరలోకానికి వెళ్ళిన సంఘటన ఒకటి చోటు చేసుకుంది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆమనగల్లు పట్టణానికి చెందిన కీ.శే. అంకం కృష్ణయ్య ప్రథమ కూతురు విజయ(46) భర్త గుర్రం సంతోష్, కుటుంబసభ్యులతో కలిసి మహారాష్ట్ర ముంబాయిలో నివాసం ఉంటున్నారు. తన తోబుట్టువు అనారోగ్యంతో బాధపడుతుండగా కుటుంబసభ్యులతో కలిసి గత నాల్గు రోజుల క్రితం ఆమనగల్లుకు వచ్చింది. కాగా సలేశ్వరం జాతర జరుగుతున్న విషయాన్ని తెలుసుకున్న విజయ కుటుంబసభ్యులతో కలిసి గురువారం సలేశ్వరం లింగమయ్య దర్శనానికి ప్రత్యేక వాహనంలో వెళ్ళింది. కాగా మరికొద్ది క్షణాలలో ఆలయానికి చేరుకునే క్రమంలో అక్కడ రద్దిలో ఇరుక్కుపోయి ఊపిరాడక అస్వస్థతకు గురికాగా వెంటనే అక్కడే ఉన్న బంధువులు అచ్చంపేటకు తరలించారు. మార్గమధ్యలోనే విజయ మృత్యువాత పడినట్లు బంధువులు తెలిపారు. కాగా మృతురాలికి కుమారుడు, కూతురు ఉన్నట్లు బంధువులు తెలిపారు.